/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | ఆదివారం • 12-3-2023 • సంపుటి:7 • సంచిక:66 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

ఫాల్గుణ మాసం, ఆదివారం, తిథి : పంచమి రా.10.1 వరకు, నక్షత్రం: స్వాతి, ఉ :8.00 వరకు, వర్జ్యం: మ.01.41-03.18 వరకు, దుర్ముహూర్తం: సా.04.46-05.34 వరకు, రాహుకాలం: సా.4.52-6.21 వరకు

## తండ్రి చేతిలో లైంగిక వేధింపులకు గురయ్యా

ఢిల్లీ మహిళా కమిషన్ అధ్యక్షురాలు స్వాతి మాలివాల్



2

## జమ్మూలో ఆస్తిపన్ను వివాదం

జమ్మూ బంద్ పాటించిన ప్రజలు

లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీరుపై ఆగ్రహం

2




## ఇంటి నుంచే ఓటు

తొలిసారిగా కర్ణాటక ఎన్నికల్లో ప్రారంభం

సీనియర్ సిటిజన్లు, వికలాంగులు ఇంటి నుంచే ఓటేయవచ్చు!

కావాలనుకునేవారు ఈ వెసలు బాటును వినియోగించుకోవచ్చు: రాజీవ్ కుమార్



**బెంగళూరు, మార్చి 11 :** ఇంటి నుంచే ఓటేసే సదుపాయాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం ఇకపై కొన్ని వర్గాల ప్రజ లు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని కల్పించ బోతోంది భారత ఎన్నికల సంఘం. 80 ఏళ్లకు పైబడిని వారు ఇకపై ఇంటి నుంచే ఓటేసే విధంగా నిర్ణయం తీసుకుంది. ఈ పద్ధతిని తొలిసారిగా కర్ణాటక ఎన్నికల్లో తీసు కురాబోతున్నారు. మరికొన్ని రోజుల్లో కర్ణా టక ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేప థ్యంలో 80 ఏళ్లకు పైబడిన వారు, వికలాం గులకు ఇంటి నుంచే ఓటేసే సదుపాయాన్ని ప్రవేశపెట్టినట్లు కేంద్ర ఎన్నికల ..మిగతా 2లో

# వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలి

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ 30 శాతం దొంగ ఓట్లు చేర్పించింది

### తిరుపతిలోని ఒక ఇంట్లో 14 దొంగ ఓట్లు ఉన్నాయి

### పది, ఇంటర్ చదివిన వాళ్లకూ ఓటుహక్కు ఇచ్చారు

### వైసీపీ కార్యాలయం అడ్రెస్‌తో 34 ఓట్లు చేర్చారు

### టీడీపీ అధినేత చంద్రబాబు



**అమరావతి, మార్చి 11 (మనం న్యూస్) :** ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పి... తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని టిడిపీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఎన్నికల్లో ప్రలోభాలు, బోగస్ ఓట్లతో వైకాపా అక్రమాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. జగన్ ప్రభుత్వం హక్కులను కాలరాస్తూ తమను ఎలా మోసం చేసిందో ఉద్యోగులు, టీచర్లు గుర్తించి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూంరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వం ఎలా మోసం చేసిందో గ్రహించాలి..**

''2014లో తెదేపా అధికారంలోకి వచ్చాక అనేక సవాళ్లను అధిగమించాం. క్లిష్ట పరిస్థితులు, సవాళ్లను అధిగమించి పెట్టుబడులు తీసుకొచ్చాం. నాడు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోనే దాదాపు 10లక్షల ఉద్యోగాలు ఇచ్చి యువత భవితకు బాటలు వేశాం. నేడు ప్రభుత్వ టెర్రరిజంతో పరిశ్రమలు పారిపోయి.. నిరుద్యోగం పెరిగి పోయింది. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ గురించి ప్రభుత్వం ఎలా మోసం చేసిందో అంతా గ్రహించాలి. నాడు విభజన కష్టాలు ఉన్నా ఉద్యోగులకు 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చాం. నేడు ప్రభుత్వ ఉద్యోగులకు అడిగినంత ఫిట్మెంట్ కాదు కదా.. కనీసం ఏనెల జీతం ఆ నెల ఇచ్చే పరిస్థితి కూడా లేదు. టీచర్లకు లిక్కర్ షాపుల వద్ద డ్యూటీలు వేసిన ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో టీచర్లు బుద్ధి చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికల తరహాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పెద్ద ఎత్తున అక్రమాలకు, ఫోర్జరీలకు వైకాపా తెరతీసింది. దొంగ అడ్రస్లు, ఫేక్ సర్టిఫికెట్లు పెట్టి నిరక్షరాస్యులను పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేశారు. ఒక్క తిరుపతి నగరంలోనే 7వేలకు పైగా దొంగ ఓట్లు చేర్పించారు'' అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

**ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు..**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం.. పీడీఎఫ్తో ఒక అవగాహనకు వచ్చిందన్నారు. పట్టభద్రుల స్థానాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపాకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి.. రెండో ప్రాధాన్య ఓటు పీడీఎఫ్ అభ్యర్థులకు వేయాలని ప్రజలను, తెలుగుదేశం మద్దతుదారులను కోరారు. ఇదే సందర్భంలో పీడీఎఫ్ అభ్యర్థులకు ఓటు వేసిన ఓటర్లను వారి రెండో ప్రాధాన్య ఓటు తెదేపాకు వేయాలని సూచించారు. ఓటు చీలిపోవడం ద్వారా దుర్మార్గమైన వైకాపా ఎట్టి పరిస్థితుల్లోను గెలవడానికి వీలు లేదని ఆయన తేల్చి చెప్పారు. అందుకే రెండో ప్రాధాన్య ఓటు విషయంలో పరస్పర మార్పిడి జరగాల్సి ఉందన్నారు. పతనం అంచులో ఉన్న రాష్ట్ర పునర్నిర్మాణానికి బాధ్యతతో, చైతన్యంతో ఓటు వేసి అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## దానికి ఏదైనా మందు ఉందా?..

### రాహుల్‌కు ఉపరాష్ట్రపతి స్ట్రాంగ్ కౌంటర్!



**న్యూఢిల్లీ, మార్చి 11:** పార్లమెంటు ప్రతిష్ట పునరుద్ధరణకు ఏదైనా మెడిసన్ ఉందా? అని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ఖడ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని పరోక్షంగా ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో శనివారంనాడు జరిగిన ఆయుర్వేద ఈవెంట్లో ఆయన మాట్లాడుతూ, పార్లమెంటులో కొన్ని మైక్రోఫోన్లను స్విచ్ఆఫ్ చేస్తున్నారనడం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. కొందరు వ్యక్తులు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలోని పార్లమెంటులో మైకులు పనిచేయవంటూ మాట్లాడుతున్నారని, ఇంత కంటే అసత్యం మరొకటి ఉండదని రాహుల్ పేరును నేరుగా ప్రస్తావించకుండా ధన్ఖడ్ అన్నారు. ఇటీవల లండన్ హౌస్ ఆఫ్ కామన్స్‌లోని గ్రాండ్ కమిటీ రూంలో భారత్ సంతతికి చెందిన ప్రతిపక్ష లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్ర శర్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం పార్లమెంటులో విపక్షాల గొంతు నొక్కేస్తోందని ఆరోపించారు. ''మా మైకులు పనిచేయవా అంటే చేస్తాయి. అవి అవుట్ ఆఫ్ ఆర్డర్ కాదు. కానీ వాటిని స్విచాన్ చేయలేం. నేను మాట్లాడేటప్పుడు ఈ అనుభవం నాకు చాలాసార్లే ఎదురైంది'' అని తెలిపారు. నోట్ల రద్దు, జీఎస్టీ, చైనా సైన్యం చొరబాటు ఇలా అనేక అంశాలపై పార్లమెం టులో మాట్లాడడానికి తమను అనుమతించలేదని చెప్పారు. లోతైన చర్చలు జరిగే వేదికగా పార్లమెంటు తనకు గుర్తుందని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. భారతదేశానికి చెందిన ఓ నాయకుడు కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వచ్చి మాట్లాడగలడని, కానీ భారత్లోనే ఓ యూనివర్సిటీలో మాత్రం మాట్లాడలేడని అన్నారు. కాగా, రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టను విదేశాల్లో దెబ్బతీసేలా మాట్లాడారంటూ పలువురు బీజేపీ నేతలు విమర్శలు సంధించగా, ఉపరాష్ట్రపతి సైతం తాజాగా విరుచుకుపడ్డారు.''రాజ్యసభ ..మిగతా 2లో

## ప్రతిపక్షమే లేని దేశమే బీజేపీ లక్ష్యం

అధికార పార్టీపై ఆప్ ఎంపీ ఆగ్రహం




**న్యూఢిల్లీ, మార్చి 11:** దేశవ్యాప్తంగా ప్రతి పక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తూ వా రిపైకి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పు తున్న కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి విరుచుకుపడింది. దే శంలో ప్రతిపక్షం అనేదే లేకుండా చేయాల న్నదే బీజేపీ ప్రధాన లక్ష్యమని ఆప్ ఎంపీ రాఘవ్చద్దా మండిపడ్డారు. దేశంలో ఒకటే పార్టీ, ఒకే నాయకుడు ఉండాలని బీజేపీ కోరుకుంటున్నదని ఆయన ..మిగతా 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పూర్తి

### రేపు ఎన్నికల నిర్వహణకు కసరత్తు

**అమరావతి, మార్చి 11 (మనం న్యూస్):** ఏపిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. శనివారం సాయంత్రం ప్రచారా నికి తెరపడింది. 2 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు, 3 పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు 13న ఎన్నికలు జరుగుతున్నాయి. మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం (తూర్పు రాయలసీమ), కడప అనంత పురం కర్నూలు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం (పశ్చిమ రాయలసీమ), శ్రీకాకుళం విజయ నగరంవిశాఖ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం (ఉత్త రాంధ్ర), ప్రకాశం నెల్లూరు చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం, కడప అనంతపురం కర్నూలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికలు జరగ నున్నాయి. ఈ ఎన్నికకు ప్రచార గడువు ముగియడంతో ఎన్నికల నిర్వహణకు అధికా రులు ఏర్పాటు చేశారు.

**ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం**



**మూడు జిల్లాల పరిధిలో మూతపడ్డ వైన్ షాప్స్**

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎన్నిక నేపథ్యంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ అయ్యాయి. 13న ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఆ మూడు ..మిగతా 2లో

# బిజెపిలోకి మాజీ సీఎం.. !

### ఢిల్లీ అగ్రనేతలతో చర్చలు.. జాతీయ స్థాయిలో కీలక పదవి?

**హైదరాబాద్/న్యూఢిల్లీ, మార్చి 11 :** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక మలుపు చోటు చేసు కుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీని వీడనున్నారనే ప్రచారం జోరందుకుంది. కొంత కాలంగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తిరిగి ఆయన క్రియాశీలక రాజకీయా ల్లోకి రావాలని భావిస్తున్నారు. ఈ క్రమం లోనే కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి బిజెపిలోకి చేరను న్నట్టు తెలుస్తోంది. ఈ విషయం సోషల్ మీడియా లో ప్రముఖంగా మారింది. ఆదివారం హైదారాబా ద్‌కు బిజెపి అగ్రనేత అమిత్ షా రానున్నారు. ఇప్పటికే బిజెపి అగ్రనేతలు కిరణ్ కుమార్ రెడ్డితో చర్చలు జరిపినట్టుగా సమాచారం. అమిత్ షాతో మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి భేటీ అయ్యే అవకాశం



ఉంది. ఆయన సమక్షంలోనే కిరణ్కుమార్ రెడ్డి కాషాయ కండువా కప్పుకోనున్నారు. కిరణ్కు మార్ రెడ్డికి పార్టీలో ఏ పదవి ..మిగతా 2లో

## మహారాష్ట్రలో ప్రతిరోజు ఎనిమిది మంది రైతులు మృతి

ఎన్సిపి నేత అజిత్ పవార్ ఆవేదన



**ముంబై :** మహారాష్ట్రలో ప్రతిరోజూ ఎనిమిది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని మృతి చెందుతున్నారని ఎన్సిపి నేత అజిత్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బిజెపి ప్రభుత్వం కన్నా ఏక్నాథ్ షిండే ప్రభుత్వం లోనే రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, తక్షణమే షిండే ప్రభుత్వం రైతులను ఆదుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన శాసనసభా సమావేశాల్లో ..మిగతా 2లో

# లోకేష్ పాదయాత్రకు బ్రేక్

### 14న తిరిగి ప్రారంభించేలా షెడ్యూల్

### బ్రాహ్మణితో కలసి హైదరాబాద్‌కు పయనం

**చిత్తూరు, మార్చి 11 (మనం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను టీడీపీ గౌరవిస్తూ నారాలోకేశ్ తన పాద యాత్రకు విరామం ప్రక టించారు. ప్రస్తుతం అన్నమ య్య జిల్లాలో యువగళం పాదయాత్ర కొనసాగుతోం ది. ఎన్నికల కోడ్ నేపథ్యం లో కాటేవారిపల్లి బస కేం ద్రం నుంచి టీడీపీ నేత నారా లోకేష్ వెళ్లిపోయారు. ఎన్నికల ..మిగతా 2లో



# ముహూర్తం ఫిక్స్.. !

### వైజాగ్‌కు షిఫ్ట్ అవ్వనున్న సీఎం జగన్

**అమరావతి, మార్చి 11 (మనం న్యూస్) :** అన్ని ప్రాంతాల అభివృద్దే ధ్యేయ మని చెబుతున్న ఏపీ సీఎం జగన్.. విశాఖ కేంద్రంగా పాలన ప్రారం భించేందుకు సిద్ధమ య్యారు. ముందుగా ఉగాది రోజున విశాఖలో తన కార్యాలయం ఏర్పాటు చేయాలని భావించినా కొ న్ని కారణాలతో వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈనెల 14 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారం భమవుతుండటంతో సీఎం బిజీగా ఉంటారంటున్నాయి ప్రభుత్వ వర్గాలు. ఉగాది రోజు విశాఖలో సీఎం కార్యాలయం ప్రారంభించాలంటే అధికారులు అక్కడ దృష్టి పెట్టాల్సి ఉంటుంది. అందుకే అసెంబ్లీ ముగిసిన ..మిగతా 2లో



## ఉగాది సందర్భంగా ఆర్జిత సేవలు రద్దు


మార్చి 22న తిరుమల శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం

మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

మార్చి 20, 21వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు

సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

సిఫారసు లేఖలు స్వీకరించబోమని ప్రకటన



2

## మంచిమాట

జీవితం ఎల్లప్పుడూ ఒక్కలా ఉండదు. దారి పొడవునా పూలు, ముళ్ళు ఉంటూనే ఉంటాయి తప్పించుకోవడం ఎవరికీ సాధ్యం కాదు.

శుభోదయం

# మోహన్ బాబుతో సోము వీర్రాజు భేటీ ..!

### మోహన్ బాబు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రచారం

### ప్రముఖలను పార్టీలో ఆహ్వానించే ప్రక్రియను బీజేపీ వేగవంతం చేసింది

**అమరావతి, మార్చి 11 (మనం న్యూస్) :** ఏపీ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ పార్టీలు కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నాయి. పార్టీల్లో చేరికల పైన ఫోకస్ చేస్తున్నాయి. ఇప్పటికే వైసీపీ- టీడీపీ మధ్య నేతల జంపింగ్స్ మొద లయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరటం ఖరారైంది. ఇదే సమయంలో మరి కొందరు ప్రముఖులను తమ పార్టీలోకి ఆహ్వానించే ప్రక్రియను బీజేపీ వేగవంం చేసింది. అందులో భాగంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రముఖ నటుడు మోహన్ బాబుతో సమావేశమయ్యారు. గంట సేపు ఇద్దరి మధ్య ఏకంతా చర్చలు జరిగాయి. కీలక నిర్ణయం తీసుకు న్నట్లుగా సమాచారం. త్వరలోనే నిర్ణయం ఉంటుందని బీజేపీ నేతలు చెబుతున్నారు.



**మోహన్ బాబు ఇంటికి వీర్రాజు**

తిరుపతిలో మంచు మోహన్ బాబు ఇంటికి పార్టీ నేతలతో కలిసి సోము వీర్రాజు వెళ్లారు ..మిగతా 2లో

### అర్ధ రూపాయికి ఓటు అమ్ముకుంటే

# దేహీ అనాల్సి వస్తుంది

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

**మంగళగిరి, మార్చి 11 (మనం న్యూస్) :** బీసీలు రాజ్యాధి కారం అర్థించటం కాదు.. సాధించుకోవాల ని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నా రు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని బీసీ కులాలు కలిస్తే రాజ్యాధికారం ఇంకెవరికీ దక్కదన్నారు. ఇన్నేళ్లుగా బీసీల సమైక్యత ఎందుకు సాధ్యం కాలేదో అర్థం ..మిగతా 2లో



# 13వ వసంతంలోకి

### నేడు రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్ సీపీ ఆవిర్భావ వేడుకలు



**అమరావతి, మార్చి 11 (మనం న్యూస్) :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12వ తేదీన 13వ సంవత్స రంలోకి అడుగు పెట్టబోతోంది. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండాలు ఎగురవేయాలని, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు రంగులు వేసి పూలమాలలతో అలంకరించి, పలు సేవా ..మిగతా 2లో

## తండ్రి చేతిలో
# లైంగిక వేధింపులకు గురయ్యా

న్యూఢిల్లీ, మార్చి 11 : బాల్యంలో నా తండ్రి నాపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు ఢిల్లీ మహిళా కమిషన్(డిసిడబ్ల్యు) చైర్పర్సన్ స్వాతి మలివాల్ శనివారం వెల్లడించారు. డిసిడబ్ల్యు వార్షిక అవార్డుల ప్రదానోత్స వంలో ఆమె మాట్లాడుతూ తన కన్నతండ్రే నాపై లైంగిక దాడి పాల్పడ్డాడని, తనను తరచు కొట్టేవాడని ఆమె చెప్పారు. తండ్రి నుంచి దెబ్బలను తప్పించుకోవడానికి తాను మంచం కింద దాక్కునేదానినని ఆమె తెలిపారు. తన తండ్రి తనను జుట్టు పట్టుకుని ఈడ్చి గోడకేసి కొట్టడం తనకింకా గుర్తుందని ఆమె పేర్కొన్నారు. మంచం కింద దాక్కుని మహిళలు తమ హక్కులను సాధించుకోవడానికి తాను ఎలా సాయపడగలనని, మహిళలు, ఆబాలికలపై దాడి చేసేవారికి ఎలా గుణపాఠం చెప్పాలనే విషయమై ఆలోచించేదాన్నని స్వాతి తెలిపారు. నాలుగవ తరగతి చదివే వరకు తన తండ్రి వద్ద తాను ఉన్నానని, ఆ కాలంలో ఆయన తనపై చాలాసార్లు దాడి చేశాడని మీడియాతో మాట్లాడుతూ ఆమె వెల్లడించారు. అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాల్గొన్నారు. డిసిడబ్ల్యు అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డుల విజేతలను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా 100 మంది మహిళలకు అవార్డులను ప్రదానం చేశారు.

# జమ్మూలో ఆస్తిపన్ను వివాదం

జమ్ము, మార్చి 11 : కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో ఇటీవల భూ ఆక్రమణల డ్రైవ్ చేపట్టిన పాలక యంత్రాంగం తాజాగా ప్రజలపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమైంది. నివాస, వాణిజ్య ఆస్తులపై ఏప్రిల్ నుంచి ఆస్తి పన్ను విధించనున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నేతృత్వంలోని పరిపాలనా యంత్రాంగం ఇటీవల నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. శనివారం జమ్ములో పూర్తి స్థాయి బంద్ పాటించారు. జమ్మూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ పిలుపునిచ్చిన బంద్‌కు అనేక సంఘాలు మద్దతు ఇచ్చాయి. షాపులు, వ్యాపార సముదాయాలను మూసివేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దిష్టి బొమ్మలను దహనం చేశారు. జమ్ముకశ్మీర్ హైకోర్టు బార్ అసోసియేషన్ కూడా ఈ బంద్‌కు మద్దతు తెలిపింది. దీంతో శనివారం కోర్టు వ్యవహారాలు నిలిచిపోయాయి. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) మనోజ్ సిన్హా తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై ప్రజలతోపాటు రాజకీయ పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. గత ఐదేళ్లుగా ఎన్నికైన ప్రభుత్వం లేకుండా ఎల్జీ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌ను బలవంతంగా విభజించడంతోపాటు కేంద్ర పాలిత ప్రాంతంగా చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు. ఏకపక్ష నిర్ణయాల వల్ల ప్రజలపై ప్రభావం చూపుతున్నదని ఆరోపిస్తున్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకుండా ప్రజలపై ఆస్తి పన్ను భారం మోపడం సరికాదని మాజీ సీఎం, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లా దుయ్యబట్టారు. జమ్ముకశ్మీర్‌ను అక్రమంగా విభజించిన కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. మరోవైపు ఆస్తి పన్ను విధింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) మనోజ్ సిన్హా తీసుకున్న నిర్ణయాన్ని జమ్మూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు అరుణ్ గుప్తా తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండానే ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. సామాన్య ప్రజల మనోభావాలు, బాధల గురించి కేంద్ర పరిపాలనా యంత్రాంగానికి పట్టడం లేదని దుయ్యబట్టారు. కాగా, జమ్ము బంద్‌పై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో దేశంలోనే చాలా తక్కువగా ఆస్తి పన్నులు ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రయోజనాలు తమకు ముఖ్యమని చెప్పారు. ఆస్తి పన్ను విధింపుపై చర్చకు తాను సిద్ధమేనని ఆయన అన్నారు.

# ఇంటి నుంచే ఓటు

(మొదటిపేజీ తరువాయి)

సంఘం శనివారం వెల్లడించింది. తమ ఎన్నికల బృందాలు ఫారం-12డిలో ఓటర్ ఉన్న ప్రాంతానికి వెళ్తాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. 80 ఏళ్లకు పైబడిన వారు పోలింగ్ కేంద్రానికి రావాలని ప్రోత్సహిస్తున్నామని, అయితే అలా రాలేని వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ ఓటింగ్ మొత్తం సీక్రెట్ గా నిర్వహించబడుతుందని, మొత్తం ప్రక్రియను వీడియో తీయబడుతుందని ఆయన వెల్లడించారు. ఇంటి నుంచి ఓటేసే విధానం వచ్చినప్పుడు అన్ని పార్టీలకు సమాచారం ఇస్తామని ఆయన వెల్లడించారు. వికలాంగుల కోసం 'సాక్షం' అనే మొబైల్ యాప్ ప్రవేశపెట్టామని, ఇందులో లాగిన్ అయి ఓటేసే సదుపాయాన్ని ఎంచుకోవచ్చని సీఈసీ తెలిపింది. అభ్యర్థులు నామినేషన్లు, అఫిడవిట్లను దాఖలు చేయడానికి ఆన్లైన్ పోర్టల్ అయిన 'సువిధ' అనే మరో మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి చేశామని, సమావేశాలు, ర్యాలీల అనుమతి కోసం అభ్యర్థులు సువిధ పోర్టల్ ఉపయోగించుకోవచ్చని ఎన్నికల అధికారి తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా(ఈసీఐ) ఓటర్ల ప్రయోజనం కోసం 'నో యువర్ కంటెస్టెంట్( మీ అభ్యర్థిని తెలుసుకోండి) అనే ప్రచారాన్ని ప్రారంభించింది. రాజకీయ పార్టీలు తమ పోర్టల్, సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లలో నేర నేపథ్యం ఉన్న అభ్యర్థిని ఎందుకు ఎంచుకున్నారు.? ఎన్నికల్లో పోటీ చేయడానికి టిక్కెట్ ఇచ్చారో ఓటర్లకు తెలియజేయాలని రాజీవ్ కుమార్ కోరారు. ఇదిలా ఉంటే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు గురించి మాట్లాడిన రాజీవ్ కుమార్.. 24 నియోజకవర్గాలు ఉన్న రాష్ట్రంలో ఎస్సీలకు 36, ఎస్టీలకు 15 సీట్లు రిజర్వ్ చేయబడ్డాయని, 2.59 మంది మహిళా ఓటర్లతో కలిపి 5.21 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 16,976 మంది 100 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 4,699 మంది థర్డ్ జెండర్లు, 9.17 లక్షల మంది ఫస్ట్ టైమ్ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 80 ఏళ్ల పైబడిన ఓటర్లు 12.15 లక్షల మంది, వికలాంగులు (పీడబ్ల్యూడీ) 5.55 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ముగిసే సమయానికి మే 24 లోపు నిర్వహించాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

# ప్రతిపక్షమే లేని దేశమే బీజేపీ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు అందుకే ఎదిరించిన ప్రతీ ప్రతిపక్ష నాయకుడిని బీజేపీ జైల్లో పెడుతున్నదని రాఘవ్ చద్దా ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలను వేధింపులకు గురిచేస్తున్నదని ఆయన ఫైరయ్యారు. మొత్తానికి దేశాన్ని ఒక నియంతృత్వ దేశంగా మార్చాలన్నదే బీజేపీ అభిమతంగా కనిపిస్తున్నదని చద్దా ఆరోపించారు.

# రావణాసురుడిగా నరేంద్ర మోడీ

## పోస్టర్లతో విమర్శలకు తెరతీసిన బిఆర్ఎస్

హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇడి విచారణకు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. టీవీలో వచ్చే అడ్వర్టైజ్‌మెంట్ మాదిరిగా బిఆర్ఎస్ నేతలు వాల్‌పోస్టర్లను అంటించారు. ఇక ఏకంగా ప్రధాని నరేంద్రమోడీని రావణాసురుడిగా చూపిస్తూ పెద్ద కటౌట్ పెట్టారు. ఆ కటౌట్‌లో 'ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేవాడు, వంచనకు తాతలాంటివాడు' అని కొటేషన్స్ ఉన్నాయి. టైడ్ సర్ఫ్ యాడ్ మాదిరిగా.. రైడ్ అనే యాడ్ పేరుతో పోస్టర్లనంటించారు. ఈ పోస్టర్లలో ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ, పశ్చిమబెంగాల్ బెజెపి నేత సువేందు అధికారి, ఏపీ ఎంపి సుజనా చౌదరి, కేంద్ర మాజీ మంత్రి నారాయణ్ రాణె ఫొటోలున్నాయి. వీరందరూ సోదాలకు ముందు.. ఆ తర్వాత అన్నట్టుగా పోస్టర్లలో అర్థం వచ్చేలా ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. అయితే ఇందులో కవితకు మాత్రం రైడ్‌కు ముందు ఆ తర్వాత ఎలాంటి మరకలు అంటకుండా ఉన్నారనే అర్థం వచ్చేలా పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్లలోనే బై.. బై మోడీ అనే హ్యాష్ ట్యాగ్ పెట్టారు. ఈ పోస్టర్లు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# మోహన్ బాబుతో సోము వీర్రాజు భేటీ ..!

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దతు కోరేందుకు వెళ్లినట్లు చెబుతున్నారు. రాయలసీమ బీజేపీ అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి మద్దతుగా సోము వీర్రాజు ప్రచారం చేస్తున్నారు. పార్టీ నేతలతో సమావేశం తరువాత మోహన్ బాబు – సోము వీర్రాజు మధ్య దాదాపు గంట సేపు ఒన్ టు ఒన్ సమావేశం జరిగింది. ఇందులో రాజకీయ అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. తెలుగు రాష్ట్రాల్లో పార్టీ పట్ల ఆసక్తి ఉన్న వారి చేరికలను వేగవంతం చేయాలని పార్టీ నాయకత్వం రెండు రాష్ట్రాల నేతలకు స్పష్టం చేసింది. ఏపీలో త్వరలో బీజేపీలో కీలక చేరికలు ఉంటాయని కొద్ది రోజుల క్రితమే పార్టీ ముఖ్య నేతలు వెల్లడించారు. అందులో భాగంగానే మాజీ సీఎం కిరణ్ చేరిక ఖాయమైంది. ఇప్పుడు మరో ఇద్దరు ముఖ్య నేతల పేర్లు ప్రచారం లో ఉన్నాయి.

**మోహన్ బాబు అడుగులు ఎటు**

టీడీపీలో ఎన్టీఆర్ హయాంలో పని చేసిన మోహన్ బాబు రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరించారు. ఆ తరువాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసారు. జగన్ సీఎం కావాలని కోరుకున్నారు. కానీ, జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఇప్పటి వరకు కలవలేదు. మంచు విష్ణు మాత్రం సీఎం జగన్ ఇంటికి వెళ్లి కలిసారు. మోహన్ బాబుకు టీటీడీ ఛైర్మన్ .. నామినేటెడ్ పోస్టు ఇస్తారని ప్రచారం సాగింది. మోహన్ బాబు మాత్రం తాను జగన్ సీఎం కావాలని కోరుకున్నానని..ఎటువంటి పదవి ఆశించలేదని స్పష్టం చేసారు. కొద్ది నెలల క్రితం అనూహ్యంగా మోహన్ బాబు హైదరాబాద్ లో టీడీపీ అధినేత చంద్రబాబుతో సమావేశమయ్యారు. దీని పైన మోహన్ బాబు క్లారిటీ ఇచ్చారు. సాయిబాబా ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించేందుకు కలిసినట్లుగా చెప్పుకొచ్చారు. కానీ, రాజకీయంగా మోహన్ బాబు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. తన విద్యాసంస్థల పైనే ఎక్కువగా సమయం కేటాయిస్తున్నారు.

## బీజేపీలోకి పెదరాయుడు ఎంట్రీ ఇస్తారా

మోహన్ బాబు పలు సందర్భాల్లో ప్రధాని మోదీ పైన అభిమానం చాటు కున్నారు. కుటుంబ సభ్యులతో పాటుగా ప్రధానితో సమావేశమయ్యారు. ఆ సమయంలోనే మోహన్ బాబు బీజేపీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారని ప్రచారం సాగింది. కానీ, ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. బీజేపీలో చేరనని మాత్రం ఎక్కడా చెప్పలేదు. ఆ తరువాత ఆయన మౌనంగానే ఉన్నారు. ఇప్పుడు ఏపీలో ఎన్నికల వాతావరణం క్రమేణా వేడెక్కుతోంది. పొత్తుల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఈ సమయంలో ప్రముఖలను పార్టీలో ఆహ్వానించే ప్రక్రియను బీజేపీ వేగవంతం చేసింది. మోహన్ బాబును బీజేపీలోకి రావాల్సిందిగా సోము వీర్రాజు ఆహ్వానించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే, మోహన్ బాబు తాను నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో.. ఇప్పుడు మోహన్ బాబు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారనే ఆసక్తి అటు సినీ..ఇటు పొలిటికల్ సర్కిల్స్ లో కనిపిస్తోంది.

# ఉగాది సందర్భంగా ఆర్జిత సేవలు రద్దు

తిరుమల, మార్చి 11, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 22వ తేదీన శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరుగనుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఉదయం 3 గంటలకు సుప్రభాతం, నిర్వహించి అనంతరం శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 22వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవంలను టిటిడి రద్దు చేసింది.

**మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు ......**

తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 21న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 22న ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఈ కారణంగా మార్చి 20, 21వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల పరిధిలోని మద్యం దుకాణాలను మార్చి 11 సాయంత్రం 4 గంటల నుంచి మార్చి 13 సాయంత్రం 4 గంటల వరకు మూసేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు అతిక్రమించిన వైన్స్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మార్చి 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 16న ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. కాగా మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి పదవీకాలం మార్చి 29తో, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సయ్యద్ హసన్ జాఫ్రీ పదవీకాలం మే 1తో ముగియనున్నది. దీంతో ఈ రెండు స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది.

# లోకేష్ పాదయాత్రకు బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

నియమావళిని గౌరవిస్తూ యువగళం పాదయాత్రకు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చారు. ఈ నెల 14 నుంచి మళ్లీ యువగళం పాదయాత్రను లోకేష్ ప్రారంభిస్తారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం కాటేవారిపల్లి నుంచి పాదయాత్ర కొనసాగనుంది. నియోజకవర్గ ఓటర్లు మాత్రమే ఇక్కడ ఉండాలని స్థానికేతరులు ఇక్కడ ఉండకూడదని టీడీపీ నేతలకు మదనపల్లె ఆర్డీఓ నోటీసులిచ్చారు.శనివారం మధ్యాహ్నం స్థానిక తహశీల్దార్ కూడా పాదయాత్ర శిబిరం వద్దకు వచ్చి నోటీసులిచ్చారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గాల్లో 48 గంటలు ముందే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఎన్నికల సమయంలో ఓటర్లను పార్టీల నేతలు ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉందని, అందువల్ల స్థానికేతరులు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉండకూడదనే నిబంధన ఉంది. అందువల్ల ఎన్నికల నిబంధనలను గౌరవిస్తూ తన పాదయాత్రకు రెండు రోజుల ముందే లోకేష్ విరామం ప్రకటించారు. 12, 13 తేదీల్లో తాత్కాలికంగా యువగళం పాదయాత్రకు విరామిచ్చారు. పాదయాత్రలో లోకేష్‌ను ఆయన సతీమణి నారా బ్రాహ్మణి కలిశారు. పాదయాత్రకు బ్రేక్ ఇవ్వడంతో ఇద్దరు కలిసి బెంగుళూరు విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు వెళ్తారని టీడీపీ నేతలు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే లోకేష్ కాటేవారిపల్లికు చేరుకుని.. అక్కడి నుంచే పాదయాత్రను పున:ప్రారంభిస్తారని టీడీపీ నేతలు పేర్కొన్నారు.

# కోమటిరెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే

## మాణిక్‌రావ్ ఠాక్రేకు చెరుకు ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్): ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ థాక్రే కు కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ ఫిర్యాదు చేశారు. తనని చంపుతానంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకట్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం చెరుకు సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ.. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కొడుకుకు ఫోన్ చేసి బెదిరించారని తెలిపారు. తన కొడుకుకు ఫోన్ చేసి బూతుపదాలతో దూషించి చంపుతామని బెదిరించారన్నారు. ఈ మేరకు మాణిక్‌రావు ఠాక్రేకు ఫిర్యాదు చేశాను. ఈ అంశం ఏఐసీసీ పరిధిలోకి వెళ్లింది కనుక ఇక ఏమీ మాట్లాడను. పార్టీకి నష్టం చేసే చర్యలు చేయను. క్షమాపణలు చెప్పాలని కూడా అడగను. ఆయన వల్ల మునుగోడులో పార్టీకి నష్టం జరిగినా, పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. వెంకట్ రెడ్డి క్షమాపణ చెప్పాలని నేను అడగలేదు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీని కోరాం. బడుగు, బలహీన వర్గాలకు పార్టీ అండగా ఉంటుంది. కోమటిరెడ్డికి బెదిరింపు ఫోన్లు ఎవరు చేస్తున్నారో తెల్వదు. నల్లగొండలో మేము ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు లేవు. సోషల్ మీడియాలో ఎవరో ఏదో కామెంట్స్ చేశారని కార్యకర్తలను రోజంతా పోలీస్ స్టేషన్లో పెట్టారు. కోమటిరెడ్డికి బెదిరింపు కాల్స్ చేసేవాళ్ళపై చర్యలు తీసుకోవాలి' అంటూ చెరుకు సుధాకర్ డిమాండ్ చేశారు.

# 16నుంచి భట్టి పాదయాత్ర

హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్):హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ నేత, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ రిలీజ్ అయింది. మార్చిల 16 నుంచి భట్టి పాదయాత్ర మొదలు కానుంది. జూన్ 15 వరకు పాదయాత్ర కొనసాగుతుంది. నిర్మల్ జిల్లా బజార్ హత్నూర మండలం పిర్పి నుంచి ప్రారంభమై.. ఖమ్మం జిల్లాలో ముగియనుంది.

# ముహూర్తం ఫిక్స్.. !

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత ఏప్రిల్ మొదటివారంలో విశాఖకు షిఫ్ట్ అవ్వాలనుకుంటున్నారు సీఎం జగన్. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్లో కూడా విశాఖ రాజధాని అంశాన్ని ప్రస్తావించారు సీఎం. త్వరలోనే తాను విశాఖ నుంచి పాలన చేస్తానని చెప్పారు. దీనికి తగ్గట్లుగానే సీఎం క్యాంపు కార్యాలయం కోసం విశాఖలో ఇప్పటికే పోర్ట్ గెస్ట్ హౌస్ని సిద్ధం చేస్తున్నారు. సోమ, మంగళ వారాల్లో విశాఖ నుంచి సీఎం పాలన సాగిస్తారని మొదట్లో చెప్పుకొచ్చారు. బుధవారం పల్లె నిద్ర కార్యక్రమాంలో సీఎం పాల్గొంటారన్నది ముందుగా అనుకున్న షెడ్యూల్. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు, మరోవైపు విశాఖలో జీ-20 సదస్సు రెండూ నెలాఖరుకు ముగుస్తాయి. ఆ తర్వాత ఏప్రిల్ నుంచి పాలన ప్రారంభించేలా సీఎంఓ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం కార్యాలయంతో పాటు ఆయనకు అనుబంధంగా ఉండే జీఏడీ కూడా విశాఖ తరలివెళ్తుందని సమాచారం.మొత్తంగా ఏప్రిల్ నుంచి విశాఖ రాజధానిగా పాలనకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది జగన్ ప్రభుత్వం.

## అర్ధ రూపాయికి ఓటు అమ్ముకుంటే..
# దేహీ అనాల్సి వస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

కావట్లేదన్నారు. గతంలో 93 ఉన్న బీసీ కులాలు ఇప్పుడు 140కి ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ పార్టీ ఏపీకి వస్తే జనసేన ఆహ్వానించింది. తెలంగాణలో 26 కులాలను బీసీల జాబితా నుంచి తొలగించడంపై భారాస స్పందించాలి. అన్యాయంపై భారాస వివరణ ఇవ్వాలి. బీసీ కులాల తొలగింపుపై వైకాపా, తెదేపా స్పందించాలి. బీసీలకు జనసేన అండగా ఉంటుంది. చట్టసభల్లో సంఖ్యా బలం లేని బీసీలకు ఏం చేయగలం అనే దానిపై ఆలోచిస్తా. మీ ఓట్లే మీకు పడవు అని బీసీలను హేళన చేస్తున్నారు. బీసీ అభ్యర్థిని నిలబెట్టినప్పుడు అందరూ ఏకతాటిపైకి రావాలి. నన్ను ఒక కులానికి పరిమితం చేసి బీసీ నాయకులతో తిట్టిస్తున్నారు. నన్ను బీసీలతో తిట్టిస్తే రెండు వర్గాల వారు గ్రామస్థాయిలో ఘర్షణకు దిగుతారు. నేను ఒక కులానికి మాత్రమే నాయకుడిని కాదు. ప్రజలందరికీ నాయకుడిగా ఉండాలనుకుంటున్నా' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# కవిత విషయంలో ఇరు పార్టీల డ్రామాలు

## ఈడి తలచుకుంటే గంటలోపే అరెస్ట్ చేయొచ్చు: రేవంత్

జగిత్యాల, మార్చి 11 (మనం న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాంలో అంతా డ్రామా నడుస్తోందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు డ్రామాను ఆడుతున్నాయని మండిపడ్డారు. నిజానికి ఈడీ తలుచుకుంటే ఎమ్మెల్సీ కవితను గంటలోపే అరెస్ట్ చేయొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు. కవితను జైల్లో వేయడానికి ఇంత సేపా అని వ్యాఖ్యానించారు. ఇందంతా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న డ్రామాలని అన్నారు.

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ సందర్శన అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడారు. కవిత అరెస్ట్ అయితే కేసీఆర్ వీధుల్లోకి వచ్చి ఆందోళన చేస్తారని.. బీఆర్ఎస్ ఆందోళనతో బీజేపీ కూడా రోడ్డెక్కుతుందన్నారు. ఇదంతా ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ అని విమర్శించారు. ఇకపోతే పసుపు రైతులను బీజేపీ ఎంపీ అర్వింద్ మోసం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పసుపు బోర్డు తీసుకొస్తామని చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చిన అర్వింద్ ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. చెరుకు ఫ్యాక్టరీ రీ ఓపెన్ చేయకుంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరేసుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట తప్పారని ఎద్దేవా చేశారు. రైతులను మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలను వచ్చే ఎన్నికల్లో భూ స్థాపితం చేయాలన్నారు.

# దానికి ఏదైనా మందు ఉందా?

(మొదటిపేజీ తరువాయి)

చైర్మన్‌గా ఒక మాట చెప్పదలచుకున్నాను. మీరు ఓ మందు కనిపెట్టండి. దానివల్ల పార్లమెంటు ప్రతిష్ట పునరుద్ధరణ జరుగుతుంది'' అని కార్యక్రమంలో పాల్గొన్న యోగాగురు రాందేవ్ బాబా సహచరుడైన పతంజలి మేనేజింగ్ డైరెక్టర్ బాలకృష్ణను కోరారు. పార్లమెంటు, లెజిస్లేటివ్ అసెంబ్లీల నిర్వహణ అసాధారణమైనవని, వాటికి ఎలాంటి అవాంతరాలు ఉండరాదని ధన్ఖడ్ అన్నారు.

# మహారాష్ట్రలో ప్రతిరోజు ఎనిమిది మంది రైతులు మృతి

(మొదటిపేజీ తరువాయి)

రైతు ఆత్మహత్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా షిండే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి 1,203 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'మహారాష్ట్రలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోతుంది. పండిన పంటకు మంచి ధర లభించడం లేదు. దాంతో రైతులు ఆవేదనతో పండించిన పంటను రోడ్డుపై పడేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు తెగిపోతున్నాయి. ఎరువుల ధరలు పెరిగిపోతున్నాయి. షిండే- ఫడ్నవీస్ల ప్రభుత్వం రైతులకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదు' అని పవార్ శాసనసభా సమావేశాల్లో మాట్లాడారు. అలాగే ఈ సమావేశాల్లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదికను ఉటంకిస్తూ.. గత రెండు నెలల్లో మరత్వాడా ప్రాంతంలో 62 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఇక బీడ్ జిల్లాలో 22 మంది రైతులు చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కాగా, రైతుల ఆత్మహత్యలపై.. 'మేము ఏ వ్యక్తిని లేదా ముఖ్యమంత్రిని నిందించడం లేదు. కానీ షిండే ప్రభుత్వంలో రైతులు పెద్ద సంఖ్యలో తమ జీవితాల్ని అంతం చేసుకుంటున్నారనేది కఠినమైన వాస్తవం. రైతుల ఆత్మహత్యలకు ఆర్థిక కష్టాలు కూడా ఓ ప్రధాన కారణం' అని పవార్ అన్నారు. ఈ ఏడాది పత్తి, ఉల్లి, సోయాబీన్ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించలేదు. గిట్టుబాటు ధర లేకపోవడంతో ఈ పంటలను పండించిన రైతులు వాటిని రోడ్డుపైన ఎలా పడేశారో చూశాం. పంటకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా రైతులకు దక్కడం లేదు.' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక కనీసం రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి వెళితే.. వారి కులాల ఆధారంగానే వారికి ఎరువులివ్వడం జరుగుతుందని.. ఎరువులు ఇచ్చే దగ్గర కూడా వారు రైతులు వివక్షకు గురవుతున్నారని ఇలాంటి సంఘటనే ఒకటి సాంగ్లీ జిల్లాలో జరిగిందని ఆయన ప్రస్తావించారు. ఇక ఈ సమావేశాల్లో ఎన్సిపికి చెందిన మరో నేత జయంత్ పాటిల్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వ స్థలంలో ఎరువు కొనుగోలు చేస్తున్నప్పుడు రైతుల కులం అడిగి వారిని అవమానించడం విచిత్రం. దయచేసి రైతులను కులం, మతం ఆధారంగా విభజించవద్దు' అని అన్నారు. వ్యవసాయాభివృద్ధి కోసం రైతుకు లబ్ధి చేకూర్చేందుకు షిండే ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు చేసింది. కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది. ప్రతి రైతుకు సంవత్సరంలో రూ. 6000 నగదు అందించేలా పథకం ప్రవేశపెట్టింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వార్షిక సహాయం కన్నా.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వార్షిక సహాయమే ఎక్కువగా ఉందని షిండే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ ఎన్సిపి విమర్శలు గుప్పించింది. ఇక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం షిండే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడునెలల కాలంలో 1,203 మంది రైతులు చనిపోయారు. షిండే ప్రభుత్వం కంటే ముందు ఉద్ధవ్థాక్రే, ఎన్సిపి పార్టీల (మహావికాస్ అగాఢి) ప్రభుత్వం అధికారంలో ఉన్న రెండున్నర సంవత్సరాల కాలంలో 1,660 మంది రైతులు మృతి చెందారు. మహావికాక్ అగాడి కంటే ముందు ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ప్రభుత్వ హయాంలో అంటే 2014-19ల మధ్యకాలంలో 5,601 మంది రైతులు మృతి చెందినట్లు ఇండియన్ ఎక్స్ప్రెస్ నివేదించింది.

# 13వ వసంతంలోకి

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలతో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపునిచ్చింది. తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ పండుగను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నేతలు హాజరు కానున్నారు. 2011 మార్చి 12వ తేదీన ఇడుపులపాయలో దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి సమాధి సాక్షిగా వైయస్ జగన్ నాయకత్వంలో అవతరించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని నేడు 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతోంది. వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో గడచిన 12 ఏళ్లలో ఎన్నో సవాళ్లను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అన్ని హామీలు అమలు చేయడమే కాక, చెప్పని హామీలతోపాటు, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన కొనసాగిస్తున్నారు.

# బండి సంజయ్ వ్యాఖ్యల దుమారం

**మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**సుమోటాగా స్వీకరించిన మహిళా కమిషన్**

**ఢిల్లీలో బండి దిష్టిబొమ్మ దహనం చేసిన శ్రేణులు**

**రాజ్‌భవన్ ముందు మేయర్ తదితరుల ఆందోళన**

**రాజ్‌భవన్ గేటుకు వినతిపత్రం అతికింపు**

**అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేత**

**తక్షణం క్షమాపణలు చెప్పాలని మహిళా నేతల డిమాండ్**

హైదరాబాద్/న్యూఢిల్లీ, మార్చి 11 (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడు తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర మహిళా కమిషన్ బండి సంజయ్ పై సీరియస్ అయ్యింది. బండి చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుంటున్నట్లు మహిళా కమిషన్ తెలిపింది. దీనిపై వెంటనే విచారణ ప్రారంభిం చాలని డీజీపీని ఆదేశించింది. బండి చేసిన వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడింది. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసి.. వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించ నున్నట్లు తెలుస్తోంది. సంజయ్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన కమిషన్.. ఆ వ్యాఖ్యలపై విచారణ జరపాలని డీజీపికి ఆదేశించింది. బండి వ్యాఖ్యలపై మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునితా లక్ష్మా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక బండి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు సైతం ఆగ్రహం వెళ్లగక్కారు. బండి వ్యాఖ్యలు సమాజం తలదించు కునేలా ఉన్నాయని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.. బండి సంజయ్‌ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈడీమోదీలకు తెలంగాణ సమాజం భయపడే పరిస్థితిలో లేదన్నారు. విపక్షాలపై ఈడీని వేటకుక్కల్లా ఉసిగొల్పుతున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. కవితను అరెస్ట్ చేయకపోతే.. ముద్దు పెట్టుకుంటారారా అంటూ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ మాటలకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు బండి సంజయ్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నారు. బండి తీరుపై ఎంపీ మాలోతు కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన్ను వెంటనే ఆస్పత్రిలో చేర్పించాలని డిమాండ్ చేశారు. కవితకు క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు బీజేపీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. సంజయ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నారు. మ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలును ఉపసంహరించు కోవాలని మహబూబాబాద్ ఎంపీ కవిత డిమాండ్ చేశారు. వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. బండి సంజయ్‌కి అక్కా చెలలెలు లేరా అని నిలదీశారు. ఆయనను వెంటనే మెంటల్ హాస్పిటల్ జాయిన్ చేయాలన్నారు. మరోసారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే చెప్పుతో కొడతామని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనను వెంటనే బీజేపీ నుంచి బహిష్కరించాలన్నారు.

## ఎక్సైజ్‌లో పట్టుబడ్డ 8 వాహనాలు వేలం

**- వచ్చిన ఆదాయం 75. వేల 520. రూపాయలు**



బంగారుపాలెం, మార్చి 11, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని ఎక్సైజ్ లో పట్టుబడ్డ 8 వాహనాలు ఆర్టీవో డ్రైవింగ్ ఇన్స్పెక్టర్. బంగారుపాలెం సీఐ నరసింహారెడ్డి. వారి సిబ్బంది వ్యాపారస్తుల ఆధ్వర్యంలో శనివారం 12 గంటల ప్రాంతంలో 8 వాహనాలు వేలమేగా వచ్చిన ఆదాయము 75 వేల 520..రూపాయలు అని తెలిపారు. ఈ నగదును ప్రభుత్వానికి బ్యాంకులో డిడి కట్టి ఆ డిడిని ఇన్స్పెక్టర్ పంపుతామని సీఐ. నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు యాపరసులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం వాస్తవ దూరం

**- అన్నమయ్య జిల్లా వల్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ. కరీముల్లా**




మదనపల్లి, మార్చి 11, మనం న్యూస్ : నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం ముువ గళం బహిరంగ సభలో వాస్తవాలు తెసుకోకుండా ఆరోపణలు చేయడం వాస్తవ దూరమని అన్నమయ్య జిల్లా వల్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ. కరీముల్లా ఖండించారు. శనివారం మదనపల్లి పట్టణం 14 వ వార్డు శేషమహల్ థియేటర్ సమీపంలో వైకాపా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వార్డు కౌన్సిలర్ షేక్ షబానా మరియు వార్డు కన్వీనర్లు తో కలసి ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పై చిత్త శుద్ధి ఉంటే ఎంపీ సవాల్ ను స్వీకరించి, బహిరంగ చర్చలో పాల్గొనాలని, లేకుంటే లోకేష్ ముఖ్య మంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లపై చేసిన ఆరోపణలు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కన్వీనర్లు రమాదేవి, వాసు, నాయకులు ఖలీల్, పాయాజ్ ఖాన్, కావ్య, సుమియా, షేక్ ఇమ్రాన్, ఎర్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎస్ఎల్వి నారాయణ మృతి



తిరుపతి, మార్చి 11, మనం న్యూస్: తిరుపతికి చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అందరికీ చిరపరిచితులు బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ఎల్వి నారాయణ శనివారం మృతి చెందారు. స్థానిక కెనడీ నగర్ లోని ఆయన స్వగృహంలో ఎస్ఎల్వి నారాయణ శనివారం ఉదయం మృతి చెందారు. ఈయన రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డిఎస్పీగా అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించారు. దీంతోపాటు తిరుమలలో టీటీడీ ఎస్ఓగా పనిచేసి మంచి గుర్తింపు పొందారు. అటు తర్వాత తిరుపతిలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు.ప్రస్తుతం ఎన్జీవో కాలనీలో ఉన్న బాస్ (బలిజ అభ్యుదయ సేవా సమితి )స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉంటూ, బలిజ కులస్తులకు పలు సేవా కార్యక్రమాలు అందించి అన్ని వర్గాల నుంచి అభినందనలు అందుకున్నారు. ఆయన మృత దేహాన్ని పలువురు అధికార అనధికారులు, పలు పార్టీల నేతలు సందర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఎస్ఎల్వి నారాయణ మృతి పట్ల బాస్ ప్రస్తుత అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి వూకా విజయ్ కుమార్ సంతాపం తెలిపారు.నేటి ఉదయం తొమ్మిది గంటలకు గోవింద దామంలో దహన క్రియలు జరగనున్నాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు 144 సెక్షన్ : సీఐ



బంగారుపాలెం, మార్చి 11, మనం న్యూస్ : ఈనెల 13వ తేదీ జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలకు 144 సెక్షన్ ఉంటుందని బంగారుపాలెం సిఐ నరసింహారెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు జరుగు ప్రాంతంలో ఎవరైనా సెల్ ఫోన్లు వాడుట. గుంపులు గుంపులుగా ఉండుట. గలాటలు చేయుట గాని. ఒకరిపై ఒకరు తోసుకొని వెళ్ళుట గాని. సెల్ ఫోన్లు ఎత్తుకొని బూతు దగ్గరకి వెళ్ళుట గాని. వీడియోలు తీటగాని . ఫోటోలు తీయడానికి. ఉండకూడదని బంగారుపాలి మండలం సిఐ నరసింహారెడ్డి తెలిపారు. ఎవరన్నా ఈ నిబంధన అధిగమిస్తే వారిపైన 144 .సెక్షన్ కింద యాక్షన్ తీసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండకు తరలిస్తామని తెలిపారు. అలాగే వారి ఓటు వారి ఉపయోగించుకుంటే మంచిదని తెలియజేశారు. రోడ్డుమీద గుంపులు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల జరుగు సమయం 8. నుండి సాయంత్రం 4. గంటల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే మా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఈ నరసింహారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆప్యాయంగా పలకరించిన నారా లోకేష్



మదనపల్లి, మార్చి 11, మనం న్యూస్ ప్రతినిధి : యువగళం పేరుతో చేపడుతున్న లోకేష్ పాద యాత్ర కురబల కోట మండలం, అంగళ్లు సమీపంలోని మిట్స్ కళాశాల వద్ద శనివారం కొనసాగింది. ఇందులో భాగంగా లోకేష్ అక్కడున్న మహిళలు, విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకం అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థను మెరుగు పరచి, విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రోత్సాహం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మిట్స్ కళాశాల హెచ్ఓడి మద్దిపట్ల శ్రీదేవి, విద్యార్థులతో లోకేష్ సెల్ఫీ దిగారు.

# మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు

# ఇంటర్మీడియట్ పరీక్షలు

**- జిల్లాలో హాజరు కానున్న 58750 విద్యార్థులు**

**-ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 18 వరకు పదవ తరగతి పరీక్షలు**

**- జిల్లాలో హాజరు కానున్న 28412 విద్యార్థులు**

**-మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదు - కలెక్టర్**

**-పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం - ఎస్పీ**

తిరుపతిటౌన్, మార్చి 11, మనం న్యూస్ : ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షల నిర్వహణ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి అమరావతి నుండి వర్చువల్ విధానంలో శుక్రవారం ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేయగా, తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కే. వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తో కలసి కలెక్టరేట్ నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని అందులో జిల్లాలో 58750 విద్యార్థులు హాజరు కానున్నారని, ఏప్రిల్ 3నుండి ఏప్రిల్ 18 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని అందులో 28412 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షల నిర్వహణ పగడ్బందీగా జరపాలని ప్రాంతీయ ఇంటర్మీడియేట్ అధికారి, జిల్లా విద్యా శాఖాధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల నిర్వహణ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఉంటుందని 9 గం. దాటిన తర్వాత విద్యార్థులకు పరీక్షకు అనుమతి ఉండదని, జిల్లా కేంద్రంలోని ఆర్ ఐ ఓ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అందులో రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు ఉంటుందనీ, 9.30 గం.లు దాటిన తర్వాత విద్యార్థులకు పరీక్షకు అనుమతి ఉండదని విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తగినంత



పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఉదయం పరీక్షా కేంద్రాలకు తగినన్ని బస్సుల సౌకర్యం, పరీక్షా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖలు చూడాలని అన్నారు. ఎండల దృష్ట్యా త్రాగునీరు, వైద్య ఆరోగ్య శాఖ వారు మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ స్యాచెట్ లు పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ హెచ్ ఓ లు పోలీస్ స్టేషన్ నందు ప్రశ్నాపత్రాలు భద్రత చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, తగినన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు ఉండాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు వైద్య సిబ్బంది తో సహా ఎవరికి కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, బ్లూటూత్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని పోలీసు సిబ్బంది అధికారులు ముందుగా చెకింగ్ చేయాలని సూచించారు. తగినంత మంది పోలీస్ సిబ్బందిని, మహిళా పోలీసులను పరీక్షల విధులకు నియమిస్తున్నామని తెలిపారు.

## నిజ నిజాలు ఏమిటన్నది

# నియోజకవర్గ ప్రజలకు తెలుసు

**- పులివర్తి నాని**

చంద్రగిరి, మార్చి 11, మనం న్యూస్ : నిజ నిజాలు ఏమిటన్నది చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తెలిసినని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఇన్ చార్జి పులివర్తి నాని అన్నారు.శనివారం పత్రిక ముఖంగా ఆయన మాట్లా డుతూ చంద్రగిరికి ఒక పరిశ్రమ, కంపెనీ, ఉన్నత విద్యా సంస్థ గానీ వచ్చిందా అని అడిగాము. దానికి సమాధానం లేదు. నాకు వ్యక్తిగతంగా ఎవరి మీద కోపం, ద్వేషం, శత్రుత్వం లేవు, ఉన్నదల్లా చంద్రగిరి నియోజకవర్గ ప్రజల పట్ల బాధ్యత మాత్రమే అన్నారు. నేను ఎవరికీ పోటీ కాదు, నాతో ఎవరికీ పోలిక లేదు, నేను ఇంతవరకు ప్రభుత్వంలో ఎలాంటి పదవి పొందలేదు, అధికారాన్ని అనుభవించలేదు. వాటి ద్వారా వచ్చిన ఆదాయ వనరులు లేవు. నా మీద నమ్మకంతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయు డు చంద్రగిరి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. నేను కూడా చంద్రగిరి నమ్ముకుని వచ్చానని అన్నారు.కరోనా సాయం,పెళ్లి కానుకలు, రాయలకట్ట చెరువు సంక్షోభాల గురించి ప్రజలకు పూర్తిగా వివరాలు తెలిసినని, నాకు ఎలాంటి పాపపు సొమ్ము ఆదాయం లేదు... రాదు... నాకు వద్దు కూడా, అలాంటి పాపపు సొమ్ములో నా చంద్రగిరి నియోజకవర్గం ప్రజలకు వాటా అసలు అవసరం లేదు. ప్రజలకు ఏ అవసరంలో నేనేమి చేస్తా అన్నది వారికి తెలుసు, నన్ను నమ్మి రేపు గెలిపిస్తే, ఇంకా ఏమి చేస్తాను అనేది టిడిపి యువ నేత నారా లోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారని అన్నారు.



## కుప్పం డిగ్రీ కళాశాలలో కోలాహలంగా జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కుప్పం, మార్చి 11, మనం న్యూస్ : కుప్పం డిగ్రీ కళాశాలలో మొట్టమొదటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది 2010వ సంవత్సరంలో ప్రారంభించబడిన కుప్పం డిగ్రీ కళా శాల అంచలంచలుగా ఎదుగుతూ ఎస్ వి యూని వర్సిటీ పరిధిలో ఏడూ ఏ గ్రేడ్లు డిగ్రీ కళాశాలలో ఒకటిగా నిలిచిందని ప్రస్తావిస్తూ వివిధ రంగాలలో అత్యున్నత స్థానాలలో రాణిస్తున్న పూర్వ విద్యార్థులం దరినీ కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు అభినందించారు ఈ సందర్భంగా కొందరు పూర్వ మాట్లాడుతూ ఈ కళాశాలలో ఒక విద్య మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే పలు కార్యక్రమాలు తమ ఉన్నతిని ఎంత గానో తోడ్పడ్డాయని అలాంటి విద్యను అందించి న అధ్యాపక బృందానికి మరియు కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తమ విజయాలను అనుభవాలను అందరితో పంచుకు న్నారు ఈ సందర్భంగా సుధా రాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో నిర్వహిస్తామని అందుకు పూర్వ విద్యార్థులు సహకరిం చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు బృందం, పిఆర్ఓ ప్రవీణ్ పాల్గొన్నారు.




## మదనపల్లిలో పాదయాత్ర విజయవంతంపై లోకేష్ సంతృప్తి

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భవాని ప్రసాద్ ను అభినందించిన యువనేత**



మదనపల్లి, మార్చి 11, మనం న్యూస్ ప్రతినిధి : మదనపల్లిలో జరిగిన యువగళం పాదయాత్రను విజయవంతం చేశారని, ఇందులో కీలక పాత్ర పోషించి భారీగా జన సమీకరణ చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని ప్రసాద్‌ను నారా లోకేష్ అభినందించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తో కలిసి భవాని ప్రసాద్ యువనేత నారా లోకేష్‌ను సన్మాంచారు. ఈ సందర్భంగా భవాని ప్రసాద్‌ను ప్రత్యేకంగా లోకేష్ అభినందించి మద నపల్లి నియోజకవర్గంలోటిడిపి బలోపేతంపైన దృష్టి సారించాలని సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలన




చంద్రగిరి, మార్చి 11, మనం న్యూస్ : ఈనెల 13వ తేదీన సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటులను పరిశీలించిన అధికారులు శనివారం తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో రమేష్ బాబు, సీఐ ఓబులేసు మరియు అధికారులు పాలొన్నారు. ఇందులో భాగంగా తహశీల్దార్ శిరీష మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలలో తనిఖీ చేయడం జరిగిందని, ఉపాధ్యాయులు 175 ఓట్లు, గ్రాడ్యుయేట్ 2,200 ఓట్లు ఉన్నాయని, అన్నారు. ఓటర్లు కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని సౌకర్యాల తో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సులు వంశీధర్ హిమబిందు ఆర్ఐలు అమృత, సులోచన, పంచాయతీ ఈవో మహేశ్వరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు జరగబోవు ఎన్నికల్లో పోలింగ్ బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

**- పి.ఎస్ మునిరత్నం**

రామకుప్పం, మార్చి 11, మనం న్యూస్ :రామకుప్పం టి. డి. పి కార్యాలయంలో రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలుపై శనివారం కుప్పం నియోజక వర్గం టి. డి. పి ఇంచార్జ్ పి. ఎస్ మునిరత్నం టి. డి. పి పోలింగ్ భూత్ ఎజెంట్లుతో సమావేశమయ్యారు రేపు సోమవారం జరగనున్న రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో దొంగఓట్లు పోలింగ్ కాకుండా ప్రతి ఏజెంట్ అప్రమత్తంగా ఉండాలన్నారు టి. డి. పి పోలింగ్ భూత్ ఎజెంట్లు సోమవారం ఉదయం 6గంటలకు పోలింగ్ కేంద్రం వద్ద ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కుప్పం మాజీ ఏ. ఎం. సి చైర్మెన్ సత్యేంద్రశేఖర్ మండల టి. డి. పి



అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి ప్రధాన కార్యదర్శి నరసింహులు నేతలు రామకృష్ణప్ప మనోహర్ దాసు రఘు విజయ్ బాలు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- ఎన్నికల ఆర్.ఓ,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



అనంతపురము,మార్చి,11: మనం న్యూస్ ప్రతినిధి ఈనెల 13న జరుగనున్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై చేస్తున్న ఏర్పాట్లను విలేకరులకు జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కడప, అనంతపురం,కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలలో పట్టభద్రుల నుంచి 49 మంది అభ్యర్థులు, ఉపాధ్యాయుల నుంచి12 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉందని, సాధారణ ఎన్నికల్లో ఓటు వేసినట్లుగా కాకుండా, తమకు నచ్చిన అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో ఎంత మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారందరికీ కూడా వారి పేర్లకు ఎదురుగా 1,2,3,4 ఇలా అంకెలను బ్యాలెట్ పేపర్ పై వేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారి అందజేసే వైలెట్ పెన్నుతో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో బ్యాలెట్ పేపర్ పై అంకెలు వేసి బ్యాలెట్ పేపర్ ను మడచి బ్యాలెట్ బాక్స్ లో వేయాల్సి ఉంటుందన్నారు. తిరిగి వైలెట్ పెన్నును పోలింగ్ అధికారికి అందజేయాలన్నారు. ఓటరు ఓటర్ కేంద్రానికి ఓటర్ స్లిప్పుతో పాటు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటర్ గుర్తింపు కార్డును లేదా ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్ కార్డు, ఇండియన్ పాస్పోర్టు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు లేదా ఇతర ప్రైవేటు పారిశ్రామిక సంస్థలు వారి ఉద్యోగులకు జారీ చేసిన గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, విశ్వవిద్యాలయం జారీ చేయబడిన డిగ్రీ లేదా డిప్లమా యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ తదితర పత్రాలను చూపించి ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల శాసనమండలి నియోజకవర్గాలలో 3,30,124 మంది పట్టభద్రులు న్నారని, ఉపాధ్యాయుల నియోజక వర్గంలో 28,148 మంది ఓటర్లు ఉన్నారన్నారు.అలాగే అనంతపురం జిల్లా మాత్రమే తీసుకుంటే 68,341 మంది పట్టభ ద్రులు, 5564 మంది టీచర్ ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే మూడు జిల్లాలలో పట్టభద్రులకు సంబంధించి 388 పోలింగ్ స్టేషన్లు, ఉపాధ్యాయులకు 175 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాలో పట్టభద్రులకు 84 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలలో 97 మంది పిఓలు, 27 మంది ఒపివోలు,103 మంది పోలింగ్అధికారులు-1 లు, మొత్తం 407 మంది సిబ్బంది, అలాగే టీచర్స్ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల్లో 41 మంది పిఓలు,58 మంది ఒపివోలు,40 మంది పోలింగ్ అధికారులు-1 లు, మొత్తం 139 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సుమారు 1100 మంది పోలీసులు ఎన్నికల విధులలో పాల్గొంటున్నారన్నారు. మండల, మున్సిపల్ కేంద్రాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పాఠశాలలకు, అందులో పనిచేస్తున్న సిబ్బందికి స్థానిక సెలవులను ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే ఉద్యోగులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ పెట్టుకొని ఓటు వేయవచ్చునన్నారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు 48 గంటల పాటు ఎలాంటి ప్రచారాలు నిర్వహించరాదన్నారు. అలాగే బల్క్ ఎస్ఎంఎస్లు,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం, సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించరాదన్నారు.అన్ని పోలింగ్ స్టేషన్లో కూడా వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, పోలింగ్ స్టేషన్కి బయట వీడియో కవరేజ్ కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో అభ్యర్థులు 49 మంది ఉన్నారు కాబట్టి వారి ఏజెంట్లకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రం లోపల, బయట కుర్చీలు వేయడం జరుగుతుందన్నారు. పట్టభద్రులు వోటింగ్ కోసం జంబో బ్యాలెట్ బాక్సలను వాడుతున్నామన్నారు. ఉపాధ్యాయుల కోసం పెద్ద బ్యాలెట్ బాక్సులు వాడుతున్నామని, గ్రాడ్యుయేట్, టీచర్లకు సరిపడేంత బాలెట్ బాక్సులను సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లాలో పోలింగ్ సిబ్బంది అందరికి శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలలో ఓటును ఎలా వేయాలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. రేపటి రోజున జేఎన్టీయూ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్ నుంచి పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రిని తీసుకొని ఆయా పోలింగ్ స్టేషన్లకు వెళ్తారన్నారు. 13న పోలింగ్ పూర్తయ్యాక తిరిగి వారంతా జెఎన్టియు లోని కౌంటర్కు విచ్చేసి బ్యాలెట్ బాక్సులను అందజేస్తారన్నారు. వాటిని జేఎన్టీయూలోనే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో భద్ర పరుస్తామన్నారు. ఇతర జిల్లాల బాక్స్ లను కూడా అనంతపురం జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములలో భద్రపరచి 14న అనంతపురం లోని జేఎన్టీయూ కు బాలట్ బాక్సులను తీసుకొచ్చి అప్పగిస్తారని వాటిని కూడా జేఎన్టీయూలోనే భద్రపరచడం జరుగుతుందన్నారు.

## కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి



గుంతకల్లు, మార్చి 11, మనం న్యూస్ : శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురం నందు శనివారము ఆంజనేయ స్వామివారికి ప్రీతి పాత్రమైన రోజు కావున స్వామి వారినీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి బి. శ్యాం సుందర్ మరియు ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకో వడం జరిగింది వారికి ఆలయ ఈఓ వేద పండితులు అర్చకులు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు ప్రత్యేకపూజ కార్యక్రమము ప్రత్యేక దర్శనం అనంతరం శేషా వస్త్రం స్వామి వారి ఫోటో తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం వారి కుటుంబము చల్లగా ఉండాలని ఆలయ ప్రధాన అర్చకులు దీవించారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్లో పాల్గొన్న డాక్టర్ రాజేశ్ కుమార్



బ్రహ్మ సముద్రం మార్చి 11 (మనం న్యస్) : బ్రహ్మసముద్రం మండల పరిధిలోని ఎరడికెర పడమటి కొడిపల్లి గ్రామాల యం దు ఫ్యామిలీ ఫి కాన్సెప్ట్ కార్యక్రమంలో.డాక్టర్ రాజేశ్ కుమార్ పాల్గొనిరికార్డులు పరిశీలించి వివిధ రోగాలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా నడువలేని దీర్ఘకాలిక రోగులకు ఇంటివద్దకేవెళ్లి.బిపి.షుగర్.లను పరీక్షించి వారికి మాత్రలు పంపిణీ చేయడం జరిగింది,అనంతరం ఇతర రాష్ట్ర నుండి వచ్చిన కూలీలకు గర్భిణీ స్త్రీలనురక్తపరీక్షలు నిర్వహించి అమీ భియాతో ఉన్నవారికి ఐరన్ ,ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్య క్రమంలో యం యల్ హెచ్ పీ లక్ష్మి. ఎ యన్ యం.కవిత ఆశాలు.పాల్గొన్నారు.

## నమో నరసింహ కన్నుల పండుగల రథోత్సవం



చిలమత్తూరు, మార్చి 11, మనం న్యూస్ : మండల కేంద్రంలోని సోమగ ట్ట వద్ద వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు .ఆలయ కమిటీ అధ్యక్షుడు సనే రంగారెడ్డిఆధ్వర్యంలో భక్తాదులకు అన్నదానం లడ్డు ప్రసాదాలు అందజేశారు.. అనంతరం సోమగట్ట పంచాయతీ వాలంటరీ లు కూడా స్వామి దర్శనానికి విచ్చేసినటువంటి భక్తులకు లడ్డూలు పంచిపెట్టడం జరిగింది. వేలాది జన సందోహం మధ్య వేదమంత్రాలతో పురోహితులు స్వామివారిని రథోత్సవం పై ఊరేగించారు.. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పురుషోత్తం రెడ్డి. వైఎస్ఆర్సీపీ నాయకులు సానే రంగ రెడ్డి.షాకీర్ నాగరాజు స్వామి యువ నాయకులు రామకృష్ణారెడ్డి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్



అమరాపురం,మార్చి 11,మనం న్యూస్: 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శనివారం మండల కేంద్రమైన అమరాపురం లోని పోలింగ్ కేంద్రాను శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు బాస్ రాహుల్ దేవ్ సింగ్ పరిశీలించారు.అనంతరం పోలింగ్ రోజున ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు పట్ల పలు సూచనలు, సలహాలు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ డిఎస్పీ హుస్సేన్ పీరా, మడకశిర సిఐ ఎం.సురేష్ బాబు,స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి



అనంతపురం. మార్చి 11 మనం న్యూస్ ప్రతినిధి : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శనివారం స్థానిక జె.ఎన్ .టి.యు. లోని స్ట్రాంగు రూం, కౌంటింగు హాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పా ర్కింగ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి సందర్శించారు. కౌంటింగుకు సంబంధించిన ఏర్పాట్లను, స్ట్రాంగు రూంల వద్ద తీసుకోవాల్సిన పటిష్ట భద్రతా చర్యలను వారు సమీక్షించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సమిష్టిగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.కౌంటింగ్ రోజు అభ్య ర్థులు, ఏజెంట్లు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో వివరిస్తూ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ మధుసూదన్, డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, వన్ టౌన్ సి.ఐ రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో రైతు మార్కెట్ను ఏర్పాటు చేయాలి





రాయదుర్గం మార్చి 11మనం న్యూస్ రైతుల నుండి నేరుగా పట్టణ ప్రజలు కూరగాయలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రాయదుర్గం పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప, స్థానిక తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ ను కోరినట్టు శనివారం పిఆర్ లా ఫిర్మ్ సభ్యులు జి ప్రతాప్ రెడ్డి, రాజేష్ శేషాద్రి ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా రాయదుర్గం పట్టణంలో విపరీతమైన దళారుల వ్యవస్థ వలన కూరగాయల మార్కెట్ లో విపరీతమైన ధరలు పెరగడం తో పట్టణ ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలో ఒకే చోట కూరగాయల మార్కెట్ అందుబాటులో ఉండడం, పట్టణంలోని బళ్లారి రోడ్డు లో వారము మార్కెట్ గా గురువారం మాత్రం ఒకరోజులో సగం రోజు మాత్రమే పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండడం, వీటన్నిటికీ కారణం సగానికి పైగా దళారులు ఉండడంతోనే ఈ పరిస్థితి నెలకొంది, అదేవిధంగా రైతుల కష్టపడి చెమటూడిచి పంటను పండించి పట్టణానికి అమ్మకం కొరకు తీసుకొని రాగా మధ్యలో దళారులు చొరబడి తక్కువ ధరలకు కొనుగోలు చేసి తిరిగి వాటిని పట్టణ ప్రజలకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. కాబట్టి వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని పంట పండించిన రైతులు వారి కోసం ఒక మార్కెట్ ను ఏర్పాటు చేసి వారు పండించిన పంటను అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తే చిన్న సన్న కారు రైతులు పండించిన పంటలు దళారులక గాని రైతులు తక్కువ ధరలకు అమ్ముకోవడానికి తావు లేకుండా వారి పంటలకు వారే ధరలు నిర్ణయిస్తారు స్వేచ్ఛగా నేరుగా వినియోగదారులకే విక్రయించడానికి వీలు కలుగుతుంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలకు తాజా కూరగాయలతో పాటు న్యాయమైన సమంజసమైన రైతు నిర్ణయించిన ధరలు అందుబాటులో ఉంటాయన్నారు. కాబట్టి అటు రైతులకు ఇటు వినియోగదారులకు సమన్వయ న్యాయం జరుగుతుంది. కాబట్టి వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోని మార్కెట్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు.

## అభివృద్ధికి ఓటు వేయండి



నల్లచెరువు మార్చి 11 మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుండి అన్నిరకాల వర్గాలుకు నవరత్న సంక్షేమ పథకాలు అందజేసీ ప్రతి కుటుంబానికి ఆర్థికంగా న్యాయం చేశారని. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఘనత మన ప్రభుత్వానిదని.ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేయాలని మండలసర్పంచులు సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. కదిరి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అదేశాలుమేరకు మండలపరిధిలోని అల్లుగుండు.పి కొత్తపల్లి. ఓరువాయి నల్లచెరువులో ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయప ట్టబద్రుల ఓటర్లుతో కలిసిఓటు అభ్యర్థించారు .ఎమ్మెల్సి అభ్యర్తులు వెన్నపూస రవీంద్రరెడ్డి. ఎం రామచంద్రారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఘనంగా 37వ పాఠశాల వార్షికోత్సవం

**- ప్రత్యేక అతిథిగా హిందూపురం మున్సిపల్ కమిషనర్**




హిందూపురం, మార్చి 11, మనం న్యూస్ : స్థానిక మహాత్మా జ్యోతి బా పులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల లేపాక్షి యందు ఈ రోజు 37 వ పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది అని ప్రిన్సిపల్ శ్రీ ప్రసాద్ తెలిపారు. ముఖ్య అతిథిగా హిందూపురం మున్సిపల్ కమిషనర్ శ్రీ కే. వేంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి మంచి ఫలితాలతో ఉత్తీర్ణులై మీ ఉపాధ్యాయులకు ,పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. విశిష్ట అతిథిగా విశ్రాంత ఎ బి సి దబ్ల్యు ఓ మరియు శ్రీ సత్య సాయి సేవాసమితి పుట్టపర్తి టి. రామప్ప హాజరైనారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఆశీర్వదిస్తూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు 112 రైటింగ్ ప్యాడ్స్ , పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బా పులే గురుకుల పాఠశాలలు శ్రీ సత్యసాయి జిల్లా ప్రధానాచార్యులు, గోపాల్, మురళీధర్ రావు, సాగర్, రామంజినేయ రెడ్డి , వివేకానంద జిల్లా పరిషత్ పాఠశాల ప్రదానచార్యులు సల్మాన్ రాజు పాల్గొని విద్యార్థుల్ని ఆశీర్వదించారు . ఈ కార్యక్రమములో పాఠశాల కమిటీ చైర్మన్ రామాంజినేయులు, వైస్ చైర్మన్ నాగజ్యోతి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిధులను ఆకర్షించాయి.

# 34 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

అనంతపురం. మార్చి 11, మనం న్యూస్ : బొలోరా వాహనంలో అక్రమంగా తరలివెళ్తున్న ప్రజా పంపిణీ బియ్యంను విజిలెన్స్ అధికారులు శనివారం ఉదయం పట్టుకున్నారు. డ్రైవర్‌ను రాప్తాడు పోలీసులకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్చార్జి ఎస్పీ కె. తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం విజిలెన్స్ డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సీఐ రామారావు, డి.సి.టి.ఓ విజయలక్ష్మి, హెడ్ కాన్స్టేబుల్ మారెన్న, రీసర్వే డి.టి. గోపినాథ్ లు తమకు రాబడిన సమాచారంతో రాప్తాడు మండలం, హంపాపురం క్రాస్, ఎన్ హెచ్ 44 రోడ్డు వద్ద దాడులు నిర్వహించి వాహనంతో పాటు 34 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం ను సీజ్ చేసారు. రాప్తాడు మండలం చిన్మయనగర్ కు చెందిన వాహన డ్రైవర్,బియ్యం వ్యాపారి జోగి వెంకట్రాముడును అరెస్టు చేశారు.అదే



విదంగా నగరంలోని టి.వి.టవర్ ప్రాంతంలో నివసిస్తున్న హరి, కురుబ మాధవిలను పిడిఎస్ బియ్యం సేకరణలో సహాయకులుగా గుర్తించారు. అలాగే నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన హర్షవర్ధన్ ను బొలెరో వాహన యజమాని గా గుర్తించినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.వీరు ప్రజా పంపిణీ బియ్యంను రాప్తాడు మండల చుట్టు ప్రక్కల గ్రామాల రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు సేకరించి కర్ణాటక రాష్ట్రములోని వివిధ ప్రాంతాలకు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించాలన్న ఉద్దేశ్యంతో అక్రమంగా తరలిస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఈసీ చట్టం 1955లోని 6(ఎ ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలకై నలుగురు నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసామన్నారు.

## మండలంలో పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన పెనుగొండ సబ్ కలెక్టర్ కె.కార్తీక్



అగలి, మార్చి 11, మనం న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఈనెల 13వ తేదీన పాఠశాలలో, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, నిర్వహిస్తుండడం వల్ల, ఎన్నికలు సజావుగా జరిగే విధంగా, చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, భద్రత ఏర్పాట్లు, చేయాలని, ఆగలి ఎం ఆర్ ఓ మరియు యస్ ఐ కు సూచన ఇచ్చారు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం



శాంతిపురం, మార్చి 11, మనం న్యూస్: పలమనేరు ఎస్డిపిఓ ఎన్. సుధాకర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు మరియు కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రియాజ్ అహ్మద్ వారి సూచనలపై శనివారం 11.03.2023 వ తేదీ న రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కుప్పం - కే జి ఎఫ్ రోడ్ గెసికపల్లి గ్రామ సమీపంలో సిబ్బందితో కలిసి వాహన తనీఖీలు చేస్తుండగా అటుగా వస్తున్న వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు తమ వాహనాలలో అక్రమంగా తరలిస్తున్నటువంటి మద్యాన్ని గుర్తించారు. ముద్దాయి కుప్పం మండలం, పెద్ద బంగానత్తమ్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు కొడుకు గణేశ్ అను ముద్దాయి వద్ద నుండి రూపాయలు 31,625/- విలువ కలిగిన కర్నాటక మద్యం మరియు ఒక టాటా ఇండికా కార్ మరియు శాంతిపురం మండలం, శివరామపురం గ్రామానికి చెందిన రామూర్తి కొడుకు ఆర్. రాజశేఖర్ అను ముద్దాయి వద్ద నుండి 7800/- రూపాయల విలువ కలిగిన కర్నాటక మద్యాన్ని సదరు మద్యాన్ని తరలించడానికి ఉపయోగించిన ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని, ముద్దాయిపై కేసులు నమోదు చేసి, రిమాండ్ కు తరలించడమైనది అని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి మునిస్వామి తెలిపారు.

## హైటెన్షన్ మధ్య లోకేష్ పాదయాత్ర..!!



కురబలకోట, మార్చి 11, మనం న్యూస్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర శనివారం ఉద్రిక్త పరిస్థితుల మధ్య సాగింది. శనివారం ఉదయం తొలుత లోకేష్ విడిది చేసిన చేనేతనగర్ దగ్గరున్న భూమి వివాదంలో ఉందని కావున వెంటనే శిబిరం వీడి వెళ్లాలని అధికారులు సూచించారు. తర్వాత 9.30 గంటలకు యధా విధిగా లోకేష్ చేనేతనగర్ శిబిరం నుండి పాదయాత్ర ప్రారంభించారు. అంతకు మునుపే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా సాయంత్రం నాల్గు గంటల లోగా పాద యాత్ర ముగించి బయట ప్రాంతాల నుండి వచ్చిన వారంతా వెళ్లి పోవాలని తాసిల్దారు భీమేశ్వరరావు నోటీసులు కూడా జారీ చేశారు. దీంతో పాద యాత్ర హడావుడిగా సాగింది. కంటేవారిపల్లె శిబిరానికి మధ్యాహ్నం 12.57 గంటలకే లోకేష్ చేరుకున్నారు. అక్కడ కూడా లోకేష్ ను ఎన్నికల కోడ్ వెంటాడింది. దీంతో తొలుత శిబిరం వీడి వెళ్లేది లేదని ఆపార్టీ వర్గాలు వెల్లడించాయి. దీనికి తోడు నారా బ్రాహ్మిణీ కూడా శిబిరం చేరుకున్నారు. ఒక పక్క శిబిరం వదలి వెళ్లాలని పోలీసులు, రెవెన్యూ అధికారులు, మరో వైపు వెళ్లేదిలేదని పార్టీ వర్గాలు చెబుతూ వచ్చాయి. ఉద్రిక్తత, ఉత్కంఠ భరిత పరిస్థితులు నెలకొన్నాయి. సాయంత్రం నాలుగు గంటలకు డీఎస్సీ కేశప్ప, తహశీల్దారు ఎం. బీమేశ్వరరావు కంటేవారిపల్లె శిబిరానికి చేరుకుని లోకేష్ సంబంధీకులతో చర్చించారు. ఎన్నికల కోడ్ ఉన్న దృష్ట్యా లోకేష్ తో పాటు బయటి వారు శిబిరం వదిలి వెళ్లకపోతే చట్టపరమైన చర్యలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో లోకేష్ శిబిరం వీడి హైదరాబాదు వెళ్లారు. దీంతో అందరిలో నెలకొన్న వీడింది అదికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.రెండు రోజుల విరామం తర్వాత యధా విధిగా పాదయాత్ర కొనసాగు తుందని టిడీపీ పార్టీ నాయకులు వెల్లడించారు.

## మూడుపేజీల సూసైడ్ నోట్ రాసి

# తల్లీకుమార్తెల ఆత్మహత్యాయత్నం

మదనపల్లె, మార్చి 11, మనం న్యూస్ క్రైమ్: మూడుపేజీల సూసైడ్ నోట్ రాసి తల్లీకుమార్తెలు ఆత్మహత్యకు యత్నించారు. తొలుత పిల్లలకు పురుగుల మందు తాపించి, ఆ తరువాత తాను తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుల కథనం మేరకు.. మండలంలోని చిప్పిలి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ట్రాక్టర్ డ్రైవర్. ఇతనికి భార్య నాగమణి(30), ఇద్దరు కుమార్తెలు పుష్పావతి (11),వైశాలి (9)లు ఉన్నారు. కాగా నాగమణి కూలిపనులు చేస్తుండగా, పిల్లలు ఒకరు ఐదు, మరొకరు నాలుగో తరగతి చదువుతున్నారు. ఈనేపథ్యంలో చంద్రశేఖర్ ఏడాదిగా వదినతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇదిలావుండగా చంద్రశేఖర్ ఇటీవల వదినను పిలుచుకునిఛవెళ్లి పోయాడు. ఈ విషయమై నాగమణి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే జీవితం మీద విరక్తి చెందిన ఈమె శనివారం మూడు పేజీల సూసైడ్ నోట్ రాసింది. అనంతరం తొలుత కుమార్తెలకు పురుగుల మందు తాపించి, ఆ తరువాత తానూ తాగి ఆత్మహ



త్యకు యత్నించింది. గమనించిన స్థానికులు బాధితులను 108 వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి చికిత్స అందించారు. తన భర్త వదినతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఇటీవల వెంట తీసుకెళ్లిపోయాడని నాగమణి చెబుతోంది. అయితే భర్తతోకలసి జీవించాలనే కోరిక ఉందని చెబుతోంది. భర్తపై ఉన్న ప్రేమ, మమకారాన్ని చంపుకోలేక, ఆయనకు దూరంగా ఉండలేక జీవితం మీద విరక్తితో పిల్లలతో కలసి ఆత్మహత్యకు యత్నించించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది. అత్తింటివారే తన భర్తకు వదినతో వివాహేతర సంబంధం కుదిర్చి, వెంట పంపించేశారని ఆరోపించింది. ఇందుకు కారకులైన వారి పేర్లు, వారు చేసిన అన్యాయం పనులు, తనకు పెట్టిన వేధింపులను వివరిస్తూ సూసైడ్ నోట్ రాసినట్లు ఆమె వివరించింది. బిడ్డలకీ, తనకీ ఏదైనా అపాయం జరిగితే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ బాధితురాలు కోరుతోంది. కాగా బాధితులు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.సమయానికి ఆస్పత్రికి తీసుకురావడంతో ప్రాణాపాయం తప్పిందని లేకుంటే ముగ్గురూ మృత్యువాతపడేవారని డాక్టర్లు చెప్పారు. ఈ మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు చెప్పారు.

# నీటి గుంటలో పడి విద్యార్థి లోకేష్ మృతి

అగలి మర్చి 11 మనం న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా, ఆగలి మండలం మధు డి గ్రామం సమీపంలోని సువర్ణముఖి వంకలో నీటి గుంటలో పడి పదవ తరగతి విద్యార్థి లోకేష్ మృతి చెందాడు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదూడి గ్రామానికి చెందిన మాదిగ భీమరాజు కుమారుడు లోకేష్ (15) మధుడి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. శనివారం లోకేష్ తన స్నేహితులతో కలసి ఈత కొట్టడానికి వెళ్లి నీటి గుంతలోకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడని గ్రామ ప్రజలు తెలిపారు. మధు డి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు హెడ్మాస్టర్ తిమ్మప్ప పబ్లిక్ పరీక్షలు ఉన్నందున శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కానీ తల్లి సాకమ్మ ఉగాది పండుగ



సమీపిస్తున్నందున కూలీ పనులకు వెళ్ళగా, కుమారుడు లోకేష్ పాఠశాలకు వెళ్లకుండా తోటి స్నేహితులైన హర్షవర్ధన్,మను,ధను లతో కలిసి మధుడి గ్రామం సమీపాన సువర్ణముఖి వంకలో నిలిచిన నీటి గుంతలో ఈత కొట్టడానికి వెళ్లి దురదృష్టవశాత్తు మృతి చెందాడు. తోటి స్నేహితులు అతనిని రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ ఈత రాకపోవడంతో లోకేష్ నీటి గుంతలో మునిగి మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ.లావణ్య సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది,గ్రామ ప్రజల సహకారంతో విద్యార్థి లోకేష్ మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న తల్లి శాకామ చెల్లెలు సుచిత్ర లోకేష్ మృతదేహాన్ని చూసి బోరను విలపించారు. విద్యార్థి లోకేష్ తండ్రి భీమరాజు వ్యవసాయ కూలీ పనులు చేసేవాడని ఏడాది క్రితం కరోనా వ్యాధి సోకడంతో తండ్రి కూడా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనతో మధుడీ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జేఎన్‌టియు ఏ వార్షిక ఆటల పోటీలలో విజయడంకా మోగించిన ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు

చంద్రగిరి, మార్చి 11, మనం న్యూస్ : తిరుపతి - కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కు చెందిన విద్యార్థిని ,విద్యార్థులు జేఎన్టీయూ విశ్వవిద్యాలయ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కి చెందిన విద్యార్థులు కబడి ,వాలీబాల్ క్రీడా పోటీలలో విజయ డంకా మోగించారు. బాలుర విభాగంలో కబడి ఆటలలో రన్నర్స్ గా నిలిచి అత్యుత్తమ ప్రతిభ చూపారు .అలాగే బాలికల విభాగంలో వాలీబాల్ పోటీలలో విన్నర్స్ గా గెలుపొందారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి చంద్రశేఖర రావు ,విభాగాధిపతులు, క్రీడా శిక్షకులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాయామ శిక్షకులు కిషోర్ నాయక్, చెన్నయ్య, పార్వతి, విజయలక్ష్మి ,మోహన్ బాబు విద్యార్థులను శ్రద్ధతో సాధన చేయించి పోటీలలో విజయానికి దోహదపడ్డారని అభినందించారు. క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుంటే ఆనందంతో పాటు ఆరోగ్యం ,ఫిట్నెస్ మెరుగుపడతాయని చురుగ్గా ఉండగలుగుతారని తెలిపారు. ఇదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలలో తగిన విధంగా ప్రోత్సాహం అందజేసి రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ నాయక్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం తగినంత క్రీడా వసతులు కల్పించడం వల్ల విద్యార్థులు ఈ అపూర్వ విజయాన్ని సాధించ గలిగారని అన్నారు. కళాశాల చైర్మన్ గంగిరెడ్డి ,వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, ప్రదీప్ అంబవరం పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల చివరి రోజు విస్తృత ప్రచారం చేసిన టిడిపి నాయకులు



హిందూపురం రూరల్, మార్చి 11, మనం న్యూస్ : శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తరపున ప్రచారం..మార్చి 13న జరుగు ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లో ఒకటో వరుస సంఖ్య లో గల భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి పేరు ఎదురుగా ఒకటి సంఖ్య వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్లను తెలుగుదేశం పార్టీ నాయకులు అభ్యర్థించారు.హిందూపురం మునిసిపల్ ఆరవ వార్డు ధర్మపురం శ్రీనివాసనగర్ ఆర్టీసీ కాలనీ సాయి శ్రీనివాస నగర్ లో మోతుకపల్లి బోయపేట సడ్లపల్లి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారుఈ కార్యక్రమంలో పరిశీలకులు నరసింహ యాదవ్ గొర్రెల శ్రీధర్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్ క్లస్టర్ ఇన్చార్జిలు నాగరాజు షఫివుల్లా కొల్లగుంట అంజినప్ప నెట్టప్పక్లస్టర్లు చంద్రమోహన్ యాదవ్ అమర్నాథ్ వెంకటేష్ రాఘవేంద్ర ఇందాద్ నాయకులు భాస్కర్ డైమండ్ బాబా దాదా పీర్ శ్రీధర్ తిరుపతయ్య మహిళా నాయకురాలు పరిమళ విజయలక్ష్మి చెన్నమ్మ దేశాయి మురళి అంజద్ సునీల్ మోతుకుపల్లి ఆనంద్ గోపి ఆంజనేయులు అశ్వర్థ రియాజ్ షబ్బీర్ ఫాజిల్ జనివుల్లా ధర్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవసేవ మానవత్వం చాటిన సత్యసాయి సేవా సమితి సభ్యులు



పెనుకొండ, మార్చి 11, మనం న్యూస్ : మానసిక వికలాంగులు మతిస్థిమితం లేని వృద్ధులకు అనాధలకు సేవ చేయడం సాయి తత్వం మానవత్వం, మనం ఎవరికి సేవ చేసినా అది పరమాత్మ సేవగా భావించాలని స్థానిక పట్టణంలో గత ఐదు నెలలుగా మతి స్థిమితం లేని ఒక వ్యక్తి ఏ ప్రాంతం నుండి వచ్చినాడో ఏమో, మనకు తెలియని భాషలో మాట్లాడుతూ ఉంటాడు. 24 గంటలు తిరుగుతూ ఉంటాడు, శరీరానికి వాడి పారవేసిన ప్లాస్టిక్ కవర్లను ధరించి ఉంటాడు భయంకరంగా కనిపిస్తాడు. ఎవరైనా దయతలచి ఏమైనా తినడానికి ఇవ్వాలని అనుకున్న అతనికి దగ్గరకు వెళ్లేవారు కాదు, అలాంటి వ్యక్తిని శ్రీ సత్య సాయి సేవ సమితి పెనుకొండ ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ బి కృష్ణ సేరదీసి అతని శరీరంపై ఉన్నటువంటి పాత కవర్లను, దుస్తులను తొలగించి, అతనికి, మిత్రుల సహకారంతోస్నానం చేయించి, శుభ్రమైన బట్టలు ఆహారం అందజేసినారు. భగవాన్ బాబా యొక్క అనుగ్రహ ఆశీస్సులతో ఈ సేవ చేస్తున్నాము అని తెలియజేసి నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నటు వంటి బి కృష్ణకి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ భగవాన్ బాబా యొక్క అనుగ్రహ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము.

## టీడీపీ ఓటేసి నిరంకుశ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



శింగనమల (మనం న్యూస్) : నిరంకుశ వైసీపీ పాలనకు బుద్ధి చెప్పాలంటే పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ సీనియర్ నాయకుడు గోరంట్ల మారుతి నాయుడు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇంచార్జీ బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు శనివారం సింగణమల మండలం పెరవలి గ్రామంలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలంటే టీడీపీ ని గెలిపించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతయినా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయన్నారు. కావున ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ కి ఓటు వేసి రానున్న సాధారణ ఎన్నికలకు పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులుకొట్టాల సురేష్‌శేఖర్ నాయుడుసర్పంచ్ రాజువెంకట రాముడుమైనారిటీ కే సాధిక్ వలితలారి నాగరాజుచాకలి వరదరాజులుఓబుళపతి. ప్రభాకర్ రెడ్డిదండు శివమూర్తి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



హిందూపురం రూరల్ మార్చి 11 మనం న్యూస్ : సత్య సాయి జిల్లా హిందూపురం ఎంజీఎం హైస్కూల్లో జరిగే ఎన్నికల నిర్వహణపై అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొత్తం హిందూపురం నియోజ కవర్గం వ్యాప్తంగా 4384 గ్రాడ్యుయేట్స్, 762 ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు పాఠశాలలో ఓటు వేసేందుకు వచ్చే వారికి ఎలాంటి అవాంజినేయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా తాగునీరు విద్యుత్ ఇతర సౌకర్యాలపై మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు మినహా ఎవరు వెళ్లకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఓటు వేసేందుకు వెళ్లే వారికి బ్రాకెట్లు .ఏర్పాటు చేయాలని సూచించారు.

# ముగిసిన ఈడీ విచారణ

- లిక్కర్ స్కామ్‌లో ఈడీ ముందుకు ఎమ్మెల్సీ కవిత
- తిరిగి 16న మరోమారు విచారణకు రావాలని ఆదేశాలు
- దాదాపు ఎనిమిదిన్నర గంటలపాటు విచారణ
- పిళ్లై తదితరుల సమాచారం మేరకు ప్రశ్నల పరంపర
- లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత?
- విచారణ అనంతరం నేరుగా కెసిఆర్ నివాసానికి పయనం
- కవితకు మద్దతుగా ఢిల్లీలోనే మకాం వేసిన మంత్రులు, బిఆర్ఎస్ నేతలు



న్యూఢిల్లీ, మార్చి 11 (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీ విచారణ ముగిసింది. ఈ నెల 16న మళ్లీ విచారణకు రావాలని కవితకు నోటీసులిచ్చినట్లు సమాచారం. సాయంత్రం 5.30 గంటలకే విచారణ ముగియాల్సి ఉండగా.. అనూహ్యంగా ఆ సమయాన్ని పెంచారు. రూల్ ప్రకారం మహిళలను సాయంత్రం 6 వరకు మాత్రమే విచారించాల్సి ఉన్నా, సమయం దాటినా కవితను ఈడీ బయటకు పంపలేదు. ఈడీ వైఖరితో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలో పడ్డాయి. అయితే.. కవిత బయటికి రాగానే.. బీఆర్ఎస్ శ్రేణులు హ్యాపీగా ఫీలయ్యి ఈలలు, కేకలు, నినాదాలతో హోరెత్తించాయి. ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణ ముగియడంతో ఆనందంవ్యక్తం చేశారు. దాదాపు 8:30 గంటల పాటు కవితను ఈడీ అధికారులు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం తుగ్లక్ రోడ్డులోని కేసీఆర్ నివాసానికి కవిత బయల్దేరారు. అయితే ఈడీ ఆఫీసు నుంచి కవిత బయటకు రాగానే ఆమె మద్దతుదారులు జై బీఆర్ఎస్.. జై కవితక్క అంటూ నినదించారు. ఇదిలా ఉంటే.. ఈడీ ఆఫీసు దగ్గర పోలీసులు హై అలర్ట్ ప్రకటించడం, మీడియాను, బీఆర్ఎస్ కేడర్‌ను ఈడీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో లేకుండా పోలీసులు దూరంగా పంపారు. దీంతో.. కవిత బయటికి రాగానే అరెస్ట్ చేస్తారని ఢిల్లీలో వార్తలు చక్కర్లు కొట్టాయి. కార్యాలయం దగ్గర వాతావరణాన్ని చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, మంత్రులు ఒకింత టెన్షన్ పడ్డారు. ఇకపోతే ఏం విచారించారన్న దానిపైనే ఇప్పుడు అందరూ అంచనా వేస్తున్నారు. ఢిల్లీ మద్యం పాలసీలో మార్పులు, ఈ మార్పులు చేర్పులు వెనుక ఎవరెవరి పాత్ర ఉంది.. మనీష్ సిసోడియాతో పరిచయం ఎలా ఏర్పడింది..!? ఢిల్లీ గవర్నమెంట్‌కు సౌత్‌గ్రూప్‌నకు మధ్యవర్తి మీరేనా.. వంటి ప్రశ్నలతో సమాధానాలు రాబట్టారని సమాచారం. ఢిల్లీ మద్యం వ్యాపారంతో మీకున్న సంబంధం, లిక్కర్ స్కామ్‌లో మీ పాత్ర ఉందా.. లేదా., అరుణ్ రామచంద్ర పిళ్ళై మీకు బినామీనా కాదా..?, మీ ప్రతినిధని పిళ్ళై చెప్పిన దాంట్లో నిజమెంత..? అతనితో ఆర్థిక లావాదేవీలు ఏమైనా జరిగాయా..?,రామచంద్రతో వ్యాపారం చేస్తే నాతో చేసినట్లే అని మీరు చెప్పలేదా..?, సౌత్‌గ్రూప్‌తో మీకున్న సంబంధాలేంటి..?.. ఛార్టెడ్ ఫ్లైట్‌లో వెళ్లి రూ. 130 కోట్లు లంచం ఇచ్చారా..? 30 కోట్లు డబ్బు ఎక్కడ్నుంచి వచ్చింది.. ఎవరిచ్చారు..?, ఫ్లైట్‌ను ఎవరు సమకూర్చారు..?, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎప్పుడైనా కలిశారా.. వంటి ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారని అంటున్నారు. ఫేస్‌టైమ్‌లో మీరు సమీర్ మహేంద్రుతో మాట్లాడారా.. లేదా..? శరత్ చంద్రారెడ్డిని ఎన్నిసార్లు కలిశారు..? శరత్ చంద్రాతో తరుచూ మాట్లాడాల్సిన అవసరం ఏంటి..? ఆధారాలు మాయం చేసేందుకు సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారా..?. సెల్‌ఫోన్లు ఎందుకు ధ్వంసం చేశారు..? . గోరంట్ల బుచ్చిబాబుకు మీకున్న సంబంధ మేంటి..?ఈ ప్రశ్నలతో పాటు వీటితో ముడిపడిన పలు అనుబంధ ప్రశ్నలను సంబంధిత వివరాలను కవితను ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రధానంగా శనివారం జరిగిన విచారణ మొత్తంలో కవిత మొబైల్ ఫోన్లు ధ్వంసం చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు, స్కామ్‌లో సౌత్ గ్రూప్ పాత్రపై విచారించారని సమాచారం. అంతేకాకుండా అరుణ్ పిలళై రిమాండ్ రిపోర్ట్ ఆధారంగా కవితపై ప్రశ్నల వర్షం కురిపిం చారని తెలుస్తోంది. మాజీ ఆడిటర్ బుచ్చిబాబు వాట్సాప్ చాట్ ఆధారంగా కూడా ప్రశ్నలు అడిగారని సమాచారం. కవితపిళ్ళై ఇద్దర్నీ కాన్‌ఫ్రాంటేషన్ ఇంటరాగేషన్ ద్వారా అధికారులు విచారించారని తెలుస్తోంది. కవితతో పాటు మొత్తం 9 మందిని ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మనీష్ సిసోడియా, కవిత, అరుణ్ రామచంద్రన్ పిళ్ళై, దినేష్ అరోరా, బుచ్చిబాబు, సిసోడియా మాజీ కార్యదర్శి అరవింద్, ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్ సింగ్, నరేంద్ర సింగ్‌లను విడివిడిగా, కలిపి ఈడీ ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మొత్తంగా కవితను అనేక ప్రశ్నలు అడగడం ద్వారా ఆమె చెప్పిన సమాధానాలు రికార్డు చేశారు. సౌత్ గ్రూప్ ద్వారా 100 కోట్ల రూపాయల ముడుపులను ఆప్ పార్టీకి ఇచ్చినట్లు సిసోడియా, పిళ్లయ్, బుచ్చిబాబు, మాగుంట రాఘవరెడ్డిలు ఇచ్చిన సమాచారం ఆధారంగా కవితను ప్రశ్నించారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ 50 కింద కవిత స్టేటమెంట్ రికార్డ్ చేశారు. విచారణ సందర్భంగా లిక్కర్ స్కాం గురించి నాకేం తెలియదని.. నేను కుట్రదారుని కాదు అని స్పష్టం చేశారని అన్నట్లు తెలుస్తోంది. ఎలాంటి ఆధారాలు ధ్వంసం చేయలేదంటూ ఈడీ ప్రశ్నలకు సమాధానం ఇచ్చారని అంటున్నారు. కవితను ప్రశ్నించే సమయ ంలో.. అరుణ్ పిళ్లయ్ కూడా అక్కడే ఉన్నారు. గత విచారణలో కవిత బినామీ అంటూ ఆయన ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా.. రిమాండ్ రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత తన స్టేట్ మెంట్ ఉపసంహరించుకుంటున్నట్లు పిళ్లయ్ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఇప్పుడు. ఆయన సమక్షంలోనే కవితను ఇంటరాగేషన్ చేయటం విశేషం. ఇకపోతే కవిత ధర్నా కోసం 9ననే ఢిల్లీకి చేరుకున్నారు. 10న ధర్నా చేపట్టిన తరవాత 11న హాజరువతానని చెప్పి హాజరయ్యారు. ఆమెకు అండగా మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్యేలు, లీగల్ టీమ్ ఢిల్లీలోనే మకాం వేసింది. మంత్రి కెటిఆర్, హరీష్ రావులు ముందుగానే కవితతో చర్చించి ప్రిపేర్ చేసి విచారణకు పంపారని తెలుస్తోంది. దేనికైనా ధైర్యంగా సమాధానం చెప్పాలని సూచించారని సమాచారం. మొత్తంగా తొలిరోజు విచారణ తరవాత ఇక 16న మరోమారు విచారణలో మరిన్ని విషయాలు రాబట్టే అవకాశం ఉంది.

## అబాకస్ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన నోబెల్ స్కూల్ విద్యార్థి



శాంతిపురం, మార్చి 11, మనం న్యూస్: శాంతిపురం మండలంలోని తుమిసి రోడ్డులో గల నోబెల్ స్కూల్ కు చెందిన నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని పిజి మోక్ష శ్రీ తిరుపతి లోని రాయలసీమ స్కూల్‌లో జరిగిన అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో మొదటి బహుమతి గెలవడం జరిగినది. నోబెల్ స్కూల్ నందు మొదటి తరగతి నుండి విద్యార్థులకు అబాకస్ పై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కరస్పొండెంట్ సురేష్ కుమార్ తెలిపారు మా యొక్క స్కూల్ విద్యార్థి మొదటి బహుమతి వచ్చినందుకు గాని ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు. పిల్లలకు ఎటువంటి అదనపు ఫీజులు లేకుండా అబాకస్ఫ్రీ శిక్షణను ఇస్తున్నట్టు తెలిపారు.ఈ పోటీలకు విద్యా ర్థుల నోబెల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి,కరస్పాండెంట్ సురేష్ కుమార్,ఉపాధ్యాయులు షాజియ, మంగాలేస్వరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గాలి చలపతి నాయుడు



తొట్టంబేడు, మార్చి 11, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం బసవయ్య పాళెం పంచాయతీలలో ఈనెల 13వ తేదీన జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పట్టభద్రుల సమస్యలు తీరాలంటే తెలుగు దేశం బలపరిచిన అభ్యర్థి శ్రీకాంత్‌ని బలపరిస్తే పట్టభద్రుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు కరపత్రాలు అందజేస్తూ ఇంటింటికి తిరిగి ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు న్యాయవాది కమల్ కుమార్, సీనియర్ నాయకులు కోదండ రామ య్య, వెంకటరమణ, అనిల్ కుమార్, గోవర్ధన్, మునెయ్య, చెంగయ్య, పట్టాభి, హేమంత్, అరుణ, శాంతి, శ్రీదేవి, రేఖ, జయమ్మ, సుమతి, రేవతి, జయశ్రీ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే.. ఆత్మగౌరవంతో బతికే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు



మెట్ పల్లి, మార్చి 11 (మనం న్యూస్): కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆత్మగౌరవంతో బతికే రైతులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వచ్చారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన రైతుల పరిస్థితి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం దిక్కుతోచని విధంగా తయారైందన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొనసాగుతోన్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి శనివారం మల్లాపూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ముత్యంపేటలోని మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాక్టరీ ఉమ్మడి రాష్ట్ర పాలనలో జరగలేదని, కెసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరమే దీన్ని మూసివేశారన్నారు. షుగర్ ఫ్యాక్టరీని నడిపించలేని కెసిఆర్ రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారని వ్యాఖ్యానించారు. గతంలో ఈ ప్రాంతంలో పర్యటించిన కవిత వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రాంత రైతుల జీవనాధారమైన ఫ్యాక్టరీని తెరిపించాల్సిన కెసిఆర్, అసెంబ్లీ సాక్షిగా చక్కెర కర్మాగారం ముగిసిన అధ్యాయమని నిర్లక్ష్యపు ప్రకటన చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి రైతుల ఆత్మగౌరవం ముగిసిన అధ్యాయమవుతే, కెసిఆర్ అధికారం కూడా ముగిసిన అధ్యాయమే కానుందని వ్యాఖ్యానించారు. మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో కేవలం చక్కెర ఫ్యాక్టరీని నడిపించేందుకు వచ్చిన ఇబ్బందులేమిటో ప్రకటించాలని సవాల్ విసిరారు. అలాగే ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక అయిన పసుపు బోర్డును తీసుకువస్తానని హామీలిచ్చిన వ్యక్తి శంకరగిరి మాన్యాలు పట్టి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అన్నదాతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన పాలకులు వరి వేస్తే ఉరి అని ప్రకటించడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. కెసిఆర్ ప్రకటిస్తున్న అబ్ కీ బార్ కిసాన్ సర్కార్‌కు అర్థం ఇదేనా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో వ్యవసాయాన్ని చంపేయాలని కెసిఆర్ కుట్ర పన్నుతున్నారని, సీడ్ బౌల్ అని చెప్పిన ఆయన ఇప్పుడు పరిశ్రమలను మూసివేయిస్తున్నారని ఆరోపించా రు. కెసిఆర్ చేపడుతోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై కోపంతో ప్రజలు బిజెపి వైపు వెళ్తే మరింత సంక్షోభంలో కూరుకుపోతారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో అవకాశమివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తామని హామీనిచ్చారు. మోడీ ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాడి, వాటిని వెనక్కు తీసుకునేలా చేసిన ఘనత రైతులదని కొనియాడారు. మోదీ మెడలు వంచిన హర్యానా రైతుల స్ఫూర్తితో ఈ ప్రాంత రైతులంతా ఏకం కావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రైతులెవరూ రాజకీయ పార్టీల వెంట తిరగనవసరం లేదని, అన్నదాతలంతా ఏకంగా ఉంటే పార్టీలు రైతన్నల వెంట తిరుగుతాయని తెలిపారు. రైతన్నలు చేసే ప్రతి పోరాటంలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటుందని, రాజకీయ ప్రయోజనాల కంటే రైతుల మేలుకే తమ పార్టీ ప్రాధాన్యత నిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నరసింహారావు, జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి లింగారెడ్డి, జెట్టి లింగం, అందె మారుతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, వేంపేట ఉప సర్పంచ్ గోరుమంతల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

# నోటీసులు వస్తే హాజరవుతా



హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్) : బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్.. విచారణ జరపాలని డిజిపిని ఆదేశించింది. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసి.. వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. తనకు ఇంకా మహిళా కమిషన్ నుంచి నోటీసులు అందలేదన్నారు. ఒకవేళ నోటీసులు వస్తే.. తప్పకుండా కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతానని ప్రకటించారు. మరోవైపు బిఆర్ఎస్ నేతల ఆందోళనల నేపథ్యంలో నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు.

**వందల కోట్ల అవినీతి జరిగింది : తరుణ్‌చుగ్**

మద్యం కుంభకోణంలో వందల కోట్ల అవినీతి జరిగిందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ చుగ్ ఆరోపించారు. దర్యాప్తు సంస్థలకు సోనియాగాంధీ అయినా, కెసిఆర్ అయిన ఒకటేనని అన్నారు. కుంభకోణంలో కవిత నిజాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని తరుణ్ చుగ్ తెలిపారు. హవాలా మార్గంలో ఆప్కి రూ.వంద కోట్లు ఎలా ఇచ్చారు అని ఆయన ప్రశ్నించారు.

**తెలంగాణలోని ఓ నానుడిని సంజయ్ చెప్పారు : డికె అరుణ, గీతామూర్తి**

బండి సంజయ్ వ్యాఖ్యల్లో తప్పు లేదని పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షు రాలు గీతామూర్తి అన్నారు. తెలంగా ణలోని ఓ నానుడిని సంజయ్ చెప్పారని వారు తెలి పారు. ఈ చిన్న విషయాన్ని బిఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని మండి పడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి గవర్నర్ను తిట్టినప్పుడు ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. కెసిఆర్ కూతురు తప్పా మిగతావాళ్లు ఆడబిడ్డలు కాదా? అని అరుణ నిలదీశారు. రాష్ట్రంలో వైద్య విద్యార్థిని ప్రీతి ఘటనపై ఎందుకు బిఆర్ఎస్ స్పందించ డం లేదని వారు ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా నాయకులు జయశ్రీ, ఆకుల విజయ మాట్లాడారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో కర్ణాటక లోకాయుక్త న్యాయమూర్తి



కాణిపాకం, మార్చి 11, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న కర్ణాటక లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ బిఎస్ పాటిల్, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాసులు రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో సంఘటహార గణపతి వ్రతం



కాణిపాకం, మార్చి 11, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం నందు ఈరోజు సంకటహర చతుర్థి సందర్భంగా వైభవంగా ఆస్థాన మండపం నందు సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో వెంకటేశు గారు, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, అర్చకులు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు, సాయంత్రం శ్రీ స్వామి ఆలయ మాడా వీధులలో స్వర్ణ రథోత్సవంలో ఊరేగిన ఉన్నారు.


## హోరాహోరీగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శాంతిపురం, మార్చి 11, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గంలో తూర్పు రాయలసీమ చిత్తూరు నెల్లూరు ప్రకాశం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం శనివారం తో ముగిసింది.ఆయా పార్టీల నేతలు తమ ప్రతిపాదిత అభ్యర్థులను గెలిపించాలంటూ ముమ్మరంగా ప్రచారం చేశారు. అయితే మండల పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ ప్రధానంగా తమ ప్రచారంలో హోరోహోరీగా పోటీ ప్రచారం చేశారు పట్టభద్రులను ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు ఇదిలా ఉండగా గత వారం రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచార హోరులో అధికార పార్టీ నేతలు ఎమ్మెల్సీ భరత్ జెడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు ఎంపీపీ కే వసుంధర కోదండరెడ్డి మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ లు టి వీ పట్టాభి సరస్వతి రమేష్ రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు వి పెద్దన్న నాగమ్మ చెంగప్ప జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఎం.సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షుడు వీరభద్రప్ప మండలంలోని ఎంపీటీసీ లు సర్పంచులు ఉప సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యుడు బి. నిస్సార్ ఎంపీటీసీ రాజ్జన్న, మంజునాథ్ రెడ్డి దేవేందర్, రఘురాంరెడ్డి, నాదమని, బాబు, వెంకటేష్, ఎండి బాబు ఆనందరెడ్డి , మాజీ ఎంపీటీసీ రమేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఏవి జయరాం, జగదీష్ శాంతిపురం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సోము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పర్యటన

- బిజెపి నాయకుల ఘన స్వాగతం



చంద్రగిరి, మార్చి 11, మనం న్యూస్ : ఈ నెల 13వ తేదీన సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు చంద్రగిరి లో శనివారం పర్యటించారు. చంద్రగిరి బిజెపి సీనియర్ నాయకులు ముని గంగిరెడ్డి చేరుకుని, సమావేశం అయ్యారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి దయాకర్ రెడ్డిని గెలిపించాలని బిజెపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం యాదవ్, తిరుపతి జిల్లా కార్యాలయ ఇంచార్జ్ వెంకట ముని మండల అధ్యక్షుడు దొరస్వామి, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ నాయుడు రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజుకు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైకాపా అధికార పార్టీ ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. వైకాపా వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లోని మూడు ప్రాంతాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు రామ్మూర్తి, నరేష్, తిలక్, లక్ష్మి, నాగభూషణం, బాలచ్చారి, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని వీరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం





హైదరాబాద్, మార్చి 11, మనం న్యూస్ : తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశాల మేరకు శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ ఎన్టీఆర్ చౌరస్తా లో ఎన్టీఆర్ గారికి నివాళులు అర్పించి అన్నగారి ఆశీస్సుల తో ఇంటింటి తెలుగుదేశం మరియు పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ప్రగతి నగర్, నిజాంపేట్, బాచుపల్లిలో 33 వార్డులో పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాసాని వీరేష్ ముదిరాజ్ మరియు టిడిపి సీనియర్ నాయకులు లీడర్ నరసింహారెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు అబురి సాయి, నగేష్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, చంద్రహాస్, వారణాసి రాము, దూసకంటి వెంకటేష్, పి. ఉపేంద్ర, వి.శ్రీనివాస్ ,పల్చురి కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు వివిధ డివిజన్లో అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు ,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంకి విశ్లేషణ స్పందన రావటం చాలా శుభ పరిణయం మరియు ప్రతి కార్యకర్త నాయకులు ఇంతే ఉత్సాహంతో ముందుకు వెళితే తెలంగాణలో టిడిపి జెండా ఎగరడం ఖాయం అని అన్నారు ఉత్సాహంతో ప్రతి ఇంటికి టిడిపి సైనికులు తిరుగుతారని ప్రజలకు దిశా నిర్దేశం చూస్తారని తెలియజేశారు.

## బిఆర్ఎస్ నుండి టిడిపిలోకి చేరికలు



హైదరాబాద్, మార్చి 11, మనం న్యూస్ : బిఆర్ఎస్ నుండి టిడిపిలోకి 20 డివిజన్ నుండి పరమేష్ నాయక్ శనివారం కాసాని వీరేష్ ముదిరాజు మరియు లీడర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ ఇండిపెండెంట్ కాండిడేట్ పరమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో అబురి సాయి , నాగేష్ ముదిరాజ్ , మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ , చంద్రహాస్ , వారణాసి రాము , దోసకంటే వెంకటేష్ , మరియు టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా గార్ల బాస్కెట్ బాల్ కోర్టు


**- నేతలు వాగ్ధానాలకే తప్ప కార్యచరణ శూన్యం**

**- జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన కోర్టు నేడు వెలవెల బోతుంది**



గార్ల, మార్చి 11 (మనం న్యూస్) : నిత్యం క్రీడా కారులతు కల కలలాడిన గార్ల బాస్కెట్ బాల్ కోర్టు నేడు వెల వెల బోతు అద్వనంగా మారిపోయింది. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోరకు సంబంధిత కాంట్రాక్టర్ సిమెంట్ కోర్టు వేస్తానని హామీ ఇచ్చి బిల్డింగ్ పూర్తి కాగానే విస్మరించాడని దానితో కోర్టు పూర్తిగా ద్వంసమైయిందని క్రీడాకారులు వాపోయారు.ఎన్నికలు రాగానే సిమెంట్ కోర్టు మేము వేయిస్తామంటే మీము వేయిస్తామని హామీలు వాగ్దానములు చేసిన నేతలు కార్యచరణలో మాత్రం ముఖంచాటేశారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది జాతీయ ,రాష్ట్ర స్థాయి క్రీడాకారులను అందించిన గార్ల బాస్కెట్ బాల్ కోర్టు నేడు వెల వెల బోతున్నదని క్రీడాకారులు పేర్కొన్నారు. కొంత మంది బాస్కెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో అర్హత పొంది ఉద్యోగాలు చేస్తున్న కొంత ఆర్థిక సహయం చేయగా సంగం కోర్డు వరకు కొంత మెరుగు పరుచుకొని ఆడుకోవలసిన దుస్థితి ఏర్పడిందని క్రీడాకారులు తమ మనోభావాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ గార్ల బాస్కెట్ బాల్ కోర్టుపై దృష్టి పెట్టి సిమెంట్ కోర్టుకు సహాయ సహకారాలు అందించి కోర్టు పూర్వవైభవం సంతరించుకోవడానికి కృషి చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.

## విద్యుత్ తీగ తగిలి ఆవు మృతి



రొద్దం మార్చి 11 మనం న్యూస్: రొద్దం మండలంలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీలో కురుబ రామాంజినప్ప అనే రైతు ఉన్న ఒక్క గాను ఒక్క ఆవు విద్యుత్ తీగ తగిలి ఆవు మృతి చెందింది రెడ్డిపల్లి చెరువు కట్ట కింద లెవెన్ కె.వి కరెంట్ తీగ రెండు రోజుల కిందట కట్ అయ్యి నేల మీద పడటంతో గమనించని స్థానికులు ఆవు మేస్తుండగా తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది రామంజప్ప మాట్లాడుతూ అధికారులు మాకు న్యాయం చేయాలంటూ కోరారు స్పందించిన అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు ఏడి గారు మాట్లాడుతూ వెంటనే మనమత్తులను చేపట్టాలని ఏఈ గారికి విద్యుత్ అధికారులకు హామీ ఇచ్చారు ఇటువంటి పరిణామాలు మళ్లీమళ్లీ జరగకుండా చూడాలని ఆదేశించారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన

# 1743 వాహనాలు స్వాధీనం

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్







వరంగల్, మార్చి 11, మనం న్యూస్ : ఏలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 1743 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు, ట్రాఫిక్ క్రమ బద్ధీకరణకై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ట్రాఫిక్‌నిబంధనలను అతిక్రమించే వా హనదారులపై ప్రత్యేక దష్టి సారించడం జరిగింది. ఇందులో భాగంగా గత జనవరి మాసం నుండి కమిషనరేట్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనాలు వాహనదారులపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఈనెల 9 వ తేది వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వాహనదారులకు చెందిన 1743 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, జనవరి మాసంలో 471 వాహనాలు, ఫిబ్రవరిలో మాసంలో 944, మార్చి లో నేటి వరకు 294 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోని కేసులను నమోదు చేసామన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో మైనర్ డ్రైవర్లకు చెందిన 98 వాహనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు, వాహన యజమానులపై పోలీసులు కేసులను నమోదు చేయడం జరిగింది. ముఖ్యంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ అదనపు డిసిపి పుష్పా, ఏసిపి మధుసూధన్ అధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో వరంగల్ ట్రాఫిక్ విభాగంలో 505, హనుమకొండ 300, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 320 వాహనాలను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోని కేసులను నమోదు చేసారు.స్వాధీనం చేసుకున్న వాహనాలను వాహన యజమాని తిరిగి పొందాలంటే లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన డ్రైవరుకు రోడ్డు రవాణా శాఖ నుండి జారీ కాబడిన లర్నింగ్ లైసెన్స్ కాపీని కోర్టులో సమర్పించడంతో పాటు వాహన యజమానికి కోర్టు విధించిన జరిమానాను చెల్లించి, ట్రాఫిక్ పోలీసులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించే కౌన్సిలింగ్ తరగతులకు వాహన డ్రైవర్ ప్రత్యక్షంగా హజరయిన అనంతరం వాహన యజమానికి వాహనం అందజేయబడుతుందని, ఒకవేళ మైనర్ డ్రైవర్ అయితే జువైనల్ కోర్టు ముందు మైనర్ డ్రైవరును హజరుపర్చడంతో పాటు, వాహన యజమానికి కోర్టు విధించిన జరిమానాను చెల్లించి కౌన్సిలింగ్ కు హజరు కావలసి ఉంటుందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న చర్యలు ప్రతి వాహనదారుడు తమ వంతు సహకారాన్ని అందించాల్సిన బాధ్యత వాహనదారులపై వుందనీ, ఎలాంటి వాహన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ వాహనదారులకు తెలియజేసారు.

## పోక్సో యాక్ట్ , ఎస్సీ, ఎస్టీ కేసుల్లో

# విచారణ వేగవంతం చేయాలి

**- వ్యవస్థీకృత నేరాలపై నిరంతరం నిఘా**

**- సీసీ కెమెరాల ఆవశ్యకత, ఏర్పాటుపై క్షేత్ర స్థాయిలో దృష్టి**

**- నేర సమీక్షలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**



ఖమ్మం, మార్చి 11 (మనం బ్యూరో) : పోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ , గ్రెవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్ షీట్ సకాలంలో దఖాలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్షసమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....ఖమ్మం కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతీ గ్రామంలో ప్రజలు స్వచ్ఛందం గాభాగస్వామ్యమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. కాలేజీలలో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం, యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే క్రిమినల్స్, తీవ్రమైన నేరాలకు పాల్పడే నిందుతులపై పిడీ యాక్ట్ అమలు కోసం ప్రతిపాదన పంపాలని, ఆయా కేసుల్లో నిందుతులకు శిక్ష పడేలా చట్టపరమైనకఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పటిష్టమైన నిఘా వ్యవస్థ రూపొందించి జిల్లా సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి తీవ్రమైన కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను పకడ్బందీగా నియంత్రించే ందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ వారిగా పలు నేరాలపై సమీక్ష జరిపారు. నేర సమీక్ష సమావే శంలో అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబో స్, అడిషనల్ డిసిపి (ఎల్అండ్ఓ) కుమారస్వామి, ఏసీపీలు గణేష్, రామోజీ రమేష్, రెహమాన్, ప్రసన్న కుమార్, రామానుజన్, వెంకటస్వామి, రవి, పాపారావు, సిసి ఆర్బిసిఐ గోపి వ మరియు వివిధ పోలీస్ స్టేషన్‌ల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయాలు ఈ రోడ్లు

**- కారు, ఆటో ఢీ**

**- ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు**

**- పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ**





దుమ్ముగూడెం, మార్చి 11 (మనం న్యూస్) : మండల పరిధిలోని నరసాపురం తూరుబాక గ్రామాల మధ్యలో ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురైంది. అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఇసుక లారీలు, ఇతరత్రా వాహనాలు వలన ప్రధాన రహదారి పగిలి గుంతల మయంగా మారింది. ప్రధానంగా మలుపుల వద్ద ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. శనివారం తూర్బాక బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు కారు,ఆటో ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్య సేవ నిమిత్తం భద్రాచలంకు తరలించారు. పొంచి ఉన్న ప్రమాదాలకు నిలవగా ఈ రహదారి ఉన్నా కూడా ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈ రహదారుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఈ రహదారుల గురించి అనేకమార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన ఆర్ అండ్ బి శాఖ అధికారుల తీరు మారడం లేదు. అంతేకాకుండా మండలంలో పర్ణశాల పుణ్య క్షేత్రంలోని సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం దగ్గర పడుతుండ డంతో, స్వామి వారి కళ్యాణ మహోత్సవ సమయం లో యాత్రికుల వాహనాల వల్ల రద్దీ ఎక్కువై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. నిత్యం వాహనాలు రద్దీగా తిరిగే ఈ రహదారిలో ఇటీవల కాలంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికా రులు ఈ ప్రధాన రహదారిపై ఇకనైనా దృష్టి సారించి రహదారికి మరమ్మత్తులు చేసి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బ్యాంకు వినియోగదారుల గోస..

**- డబ్బులు తీసుకుంటాం...కానీ ఇవ్వము**

**- యాభైవేల రూపాయలలోపు తీసుకోవాలంటే సర్వీస్ కేంద్రాల చుట్టూ తిరగవలసిందే**



వీణవంక-మార్చి11 మనంన్యూస్: ఎస్‌బిఐ బ్యాంకు అధికారుల తీరుపై వినియోగదారులు మండిపడుతున్నారని, స్టేట్‌బ్యాంకు ఆఫ్‌ఇండియా(ఎస్‌బిఐ)లోని వినియోగదారులు వారి అవసరాల నిమిత్తం 50వేల రూపాయల లోపు డబ్బులు తీసుకోవాలంటే సర్వీస్ కేంద్రాల చుట్టూ తిరుగవలసి వస్తుందని వీణవంక మండల భారతీయ జనతా పార్టీ యువ మోర్చానాయకులు మోర్తాల రఘువరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన హిమ్మత్‌నగర్‌లో మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ఉన్న ఎస్‌బిఐ రెండు బ్రాంచిలలో పలు గ్రామాల నుండి వినియోగదారులు వివిధ రకాల లావాదేవీల నిమిత్తం నిత్యం వేలసంఖ్యలో బ్యాంకు కు వస్తుంటారని, సేవింగ్ ఖాతాలో ఉన్న డబ్బులను తీసుకుందామని వృద్ధులు, మహిళలు, వికలాంగులు గంటల తరబడి బ్యాంకులో వేచి ఉండి తీరా కౌంటర్ దగ్గరకు పోయి అడిగితే బ్యాంకు ఉద్యోగులు 50వేల రూపాయల పైన అయితే ఇక్కడ ఇస్తున్నాము కానీ ఆ లోపు డబ్బులు తీసుకోవాలనుకుంటే సర్వీస్ కేంద్రాలకు వెళ్లాలని చెప్పడంతో వినియోగదారులు రోజంతా డబ్బుల కోసం తమ పనులు వదిలేసి సేవా కేంద్రాల చుట్టూతిరుగుతున్నారని అన్నారు. బ్యాంకు ఓ చోట, సర్వీస్ ప్యాంట్ మరోచోట ఉండడంతో అడ్రస్ తెలియక వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారని, అడ్రస్ చెప్పాల్సిన బాధ్యతగల ఉద్యోగులు, సిబ్బంది వినియోగదారులను ఈసడించుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. సేవాకేంద్రా లను బ్యాంకుకు సమీపంలో ఏర్పాటు చేసుకుంటే వినియోగదా రులకు ఇక్కట్లు తప్పేవి గదా అని అన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్‌బిఐ ఉన్నతాధికారులు వినియోగదారులకు అవసరమున్నా మేరకు నగదును బ్యాంకులో అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి వార కళ్యాణం




చిల్పూర్, మార్చి 11, మనం న్యూస్ : చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి వార కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ సౌమితి రంగాచార్యులు నేతత్వంలో స్వామివారి కల్యాణాన్ని భక్తజనుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ కార్యక్రమానికి ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు కమిటీ సభ్యులు హాజరు కాగా కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోత్సవాలతో ఘనంగా నిర్వహించారు కళ్యాణ మెత్సవం అనంతరం మండలంలోని చిన్న పెండల గ్రామానికి చెందిన గజవెల్లి వెంకన్న సింధు కళాకారుల బందం ఆధ్వర్యంలో సతి తులసి నాటకాన్ని ప్రదర్శించారు స్వామి వారి కళ్యాణ మెత్సవంసందర్భంగా హనుమకొండకు చెందిన గుండ్రాతి ప్రతిమ రవి ప్రసాద్ సూర్య కళ ప్రశాంత్ రుక్మిణిలు స్వామివారి కళ్యా ణానికి హాజరైన భక్తజరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- దుబ్బాక జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమ**






దుబ్బాక టౌన్, మార్చి 11, మనం న్యూస్ః మహిళలకు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కుల పట్ల మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని దుబ్బా జూనియర్ సివిల్ జడ్జి సల్మాఫాతిమ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయపరమైన అవగాహన ద్వారా మహిళా సాధికారత కల్పించడం అనే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు అనేక చట్టాలు రూపొం దించబడ్డాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి మహిళలకు అవగాహన ఉండాలని, నేటి మహిళలు అన్ని రంగాల్లో దూసుకు పోతున్నప్పటికీ మహిళలకు ఆయా చట్టాలపై పూర్తి అవగాహన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. గృహహింస చట్టం, డివిసి, భరణం కోరే కేసులకు సంబంధించిన వాటిపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులు, న్యాయవాదులపై ఉందన్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు జరిగినపుడు భయపడకుండా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ, నాయ యవాదులు, ఎస్ఐ, మెప్మా, అంగన్ వాడి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు టీమిండియా రికార్డుల మోత..!

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్లో టీమిండియా రికార్డుల మోత మోగించింది. మూడో రోజు ఆటలో బ్యాటింగ్ చేసిన టీమిండియా బ్యాటర్లు కీలక మైలురాళ్లు చేరుకున్నారు. ఈ విషయం తెలిసిన అభిమానులు తెగ సంతోషిస్తున్నారు. తమ అభిమాన క్రికెటర్లు అద్భుతంగా ఆడటంతో వారి సంతోషానికి హద్దు లేకుండా పోయింది.

### రోహిత్ మరో రికార్డు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. మూడో రోజు ఆట మొదలైన కాసేపటికే తన కెరీర్లో కీలకమైన మైలురాయి చేరుకున్నాడు. ప్రస్తుతం మంచి ఫామ్లో ఉన్న అతను తన కెరీర్లో భారత్ తరఫున 17 వేల పరుగుల మైలురాయిని దాటాడు. అయితే ఈ సంతోషం ఎక్కువ సేపు నిలవలేదు. వ్యక్తిగత స్కోరు 35 పరుగుల వద్ద అనవసరమైన షాట్కు యత్నించిన రోహిత్.. కునేమన్ బౌలింగ్లో ఎల్బీగా పెవిలియన్ చేరాడు. లేదంటే బ్యాటింగ్కు సహకరిస్తున్న పిచ్పై అతను మరో భారీ స్కోరు చేయడం గ్యారంటీ అని అంతా అనుకున్నారు.



### గిల్ తొలి టెస్టు శతకం..

ఇదేంటి? గతేడాది బంగ్లాదేశ్పై శుభ్మన్ గిల్ సెంచరీ చేశాడు కదా అనుకుంటున్నారా? ఇది భారత గడ్డపై గిల్కు మొదటి టెస్టు శతకం. స్వదేశంలో గిల్ రికార్డు అంత గొప్పగా ఏం లేదని విమర్శించిన వారందరి నోళ్లకూ గిల్ తన బ్యాటుతోనే తాళం వేశాడు. అద్భుతమైన బ్యాటింగ్, చూడచక్కని షాట్లతో 128 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత లియాన్ వేసిన బంతిని సరిగా అంచనా వేయలేక ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. కానీ అతని సెంచరీ చూసిన వాళ్లు మాత్రం ఫ్యూచర్లో ప్రపంచ క్రికెట్ను ఈ పంజాబ్ కుర్రాడు ఏలతాడని కితాబు ఇచ్చేస్తున్నారు.

### విరాట్ మరో మైలురాయి..

అహ్మదాబాద్ టెస్టు మూడో రోజు ఆటలో చెప్పుకోవాల్సిన ముఖ్యమైన విషయం విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీనే. సుమారు ఏడాది తర్వాత అతను తొలిసారి హాఫ్ సెంచరీ సాధించాడు. ఇది అతని కెరీర్లో 29వ టెస్టు హాఫ్ సెంచరీ కావడం గమనార్హం. అంతేకాదు, ఈ క్రమంలోనే స్వదేశంలో 4 వేల టెస్టు పరుగుల రికార్డును కూడా చేరుకున్నాడు. అక్కడితే కోహ్లీ రికార్డుల వేట ఆగలేదు. ఆస్ట్రేలియాపై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విండీస్ లెజెండ్ బ్రయాన్ లారాను కూడా దాటేశాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. కోహ్లీ రెండో స్థానానికి చేరుకున్నాడు.

## ఆసీస్పై గిల్ సూపర్ సెంచరీ.. భవిష్యత్తు సూపర్ స్టార్ అంటున్న ఫ్యాన్స్!



ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా యువ ఓపెనర్ శుభ్మన్ గిల్ చెలరేగాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే మంచి కమాండింగ్గా ఆడిన అతను.. తన కెరీర్లో రెండో టెస్టు సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మూడో రోజు ఆట మొదలైన తర్వాత చక్కగా బ్యాటింగ్ చేసిన అతను.. ఎక్కడా పొరపాటు చేయకుండా ఇన్నింగ్స్ను ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ శర్మ (35) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. భారత్ తరఫున 17 వేల పరుగులు పూర్తి చేసుకున్న కాసేపటికే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత ఛటేశ్వర్ పుజారా (42)తో కలిసి గిల్ తన ఇన్నింగ్స్ను ముందుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న గిల్.. అదే జోరు కొనసాగించాడు. ఎక్కడా పొరపాటు చేయకుండా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. ఈ క్రమంలోనే తన కెరీర్లో రెండో టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అంతకు ముందు గతేడాది చివర్లో బంగ్లాదేశ్తో జరిగిన టెస్టు సిరీసులో అతను తన తొలి టెస్టు సెంచరీ చేసిన సంగతి తెలి సిందే. ఇలా గిల్ సెంచరీ చేయడం చూసిన ఫ్యాన్స్ చాలా సంతోషిస్తున్నారు. రాహుల్ స్థానంలో గిల్ను తీసుకోవడం ఇందుకే మంచి నిర్ణయం అని అంటున్నారు. రాహుల్ వరుసగా విఫలమైతే.. గిల్ మాత్రం తను ఆడిన మూడో ఇన్నింగ్స్లోనే సెంచరీ చేశాడని మెచ్చు కుంటున్నారు. అయితే కొందరు మాత్రం ఈ పిచ్ పూర్తిగా బ్యాటిం గ్కు అనుకూలిస్తోందని, ఇక్కడ రాహుల్ అయినా రెచ్చిపోయేవాడని విమర్శలు చేస్తున్నారు. కానీ గిల్ అభిమాను లు మాత్రం రాహుల్ కన్నా గిల్ వందరెట్లు బెటర్ అని, ఇలా సెంచరీలు చేసే ఫామ్లో ఉన్నాడు కాబట్టే గిల్ను ఆడించాలని వాదిస్తు న్నారు. ఏదేమైనా గిల్ సెంచరీతో భారత జట్టు కూడా ఆసీస్ చేసిన స్కోరుకు గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది.

## గిల్ సెంచరీ.. కోహ్లీ హాఫ్ సెంచరీ..

# ఆకట్టుకున్న భారత బ్యాటింగ్

ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో భారత బ్యాటింగ్ లైనప్ చక్కగా రాణించింది. మూడో రోజు ఆట మొదలైన కాసేపటికే రోహిత్ శర్మ (35) అవుటయ్యాడు.

అయితే ఛటేశ్వర్ పుజారా (42) జతకలవడంతో చెలరేగిన శుభ్మన్ గిల్ (128) అద్భుతంగా రాణించాడు. మైదానం నలువైపులా షాట్లు బాదుతూ సెంచరీ సాధించాడు. భారత గడ్డపై ఇదే అతని తొలి టెస్టు శతకం కావడం గమనార్హం.




### స్వదేశంలో తొలి టెస్టు సెంచరీ..

స్వదేశంలో తొలి సెంచరీ బాదిన గిల్ చాలా సంతోషంగా కనిపించాడు. ఫ్యాన్స్ కూడా గిల్ క్రికెట్ను ఏలడానికి వచ్చాడంటూ ఆనందం వ్యక్తం చేశాడు. అంతేకాదు, ఈ ఏడాదిలో గిల్ చేసిన ఐదో సెంచరీ ఇది. మిగతా భారత బ్యాటర్లు అందరూ కలిసి చేసిన సెంచరీలు కూడా ఐదే కావడం గమనార్హం. ఇది చూస్తేనే గిల్ ఎంత సూపర్ ఫామ్లో ఉన్నాడో అర్థం చేసుకోవచ్చు. గిల్ ఇలా సెంచరీతో ఆకట్టుకున్న కాసేపటికే.. పుజారా పెవిలియన్ చేరాడు. మర్ఫీ వేసిన బంతిని సరిగా అంచనా వేయలేకపోయిన అతను.. ఎల్బీగా పెవిలియన్ చేరాడు.

### కోహ్లీ మరో రికార్డు..

పుజారా అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ కూడా పూర్తిగా కంట్రోల్తో ఆడాడు. ఆచితూచి ఆడుతూ చెత్త బంతులకు బౌండరీలు బాదుతూ ఆకట్టుకున్నాడు. గిల్, కోహ్లీ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే కాసేపటికే లియాన్ బౌలింగ్లో బ్యాక్ ఫు డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నించిన గిల్.. ఎల్బీగా పెవిలియన్ చేరాడు.

ఆ తర్వాత జడేజాతో కలిసి ఆడిన కోహ్లీ.. ఏడాది కాలంలో తొలి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇది అతని కెరీర్లో 29వ టెస్టు హాఫ్ సెంచరీ కావడం గమనార్హం. ఈ క్రమంలోనే భారత గడ్డపై 4 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా కూడా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుత యాక్టివ్ ప్లేయర్లలో మరెవరూ ఈ ఘనత సాధించలేదు.

### స్మిత్ కెప్టెన్సీ సూపర్..

ఆసీస్ బౌలర్లలో లియాన్, మర్ఫీ, కునేమన్ చక్కగా బౌలింగ్ చేశారు. పిచ్ నుంచి కొద్దిగా టర్న్ లభిస్తుండటంతో దాన్ని బాగా వాడుకున్నారు. ఈ క్రమంలోనే చాలా టైట్గా బౌలింగ్ చేస్తూ వచ్చారు. రోహిత్ను కునేమన్ అవుట్ చేయగా.. పుజారాను మర్ఫీ, గిల్ను లియాన్ పెవిలియన్ చేర్చారు. మ్యాచ్ మరికాసేపట్లో ముగుస్తుందనగా కొత్త బంతి తీసుకున్న ఆస్ట్రేలియా.. చివర్లో ఒక్క వికెట్ అయినా తీసుకోవాలని భావించింది. కానీ కోహ్లీ, జడేజా సాలిడ్ డిఫెన్స్తో ఆ జట్టుకు ఈ అవకాశం ఇవ్వలేదు. కాగా, ఈ మ్యాచ్లో కూడా స్టీవ్ స్మిత్ తన మార్కు కెప్టెన్సీతో అందరినీ ఆకట్టుకున్నాడు. బౌలర్లకు అనుకూలంగా ఫీల్డింగ్ సెటప్ చేసి, భారత బ్యాటర్లు పరుగులు చేయడానికి చాలా కష్టపడేలా చేశాడు.

## ఈ మ్యాచ్ డ్రా అవడం ఖాయం.. భరత్పై విమర్శలు సరికాదన్న మాజీ లెజెండ్!



భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఫలితం తేలడం చాలా కష్టమని, ఈ మ్యాచ్ కచ్చితంగా డ్రా అవుతుందని పాక్ మాజీ లెజెండ్ దానిష్ కనేరియా అంటున్నాడు. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్లో కనేరియా విశ్లేషించాడు. ఇక్కడి పిచ్ నుంచి బౌలర్లకు అంత గొప్పగా సహకారం లభించడం లేదని, దీంతో ఈ మ్యాచ్లో ఫలితం రావడం అసాధ్యమని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో ఆస్ట్రేలియా కనుక బంతితో చెలరేగితేనే ఫలితం రావొచ్చని వివరించాడు.'ఈ టెస్టు మ్యాచ్ డ్రా దిశగా సాగుతోంది. దీనిలో ఏదైనా ఫలితం వస్తుందని నేను అనుకోవడం లేదు. మూడో రోజు ఆసీస్ బౌలర్లు చెలరేగి, భారత జట్టును తొందరగా ఆలౌట్ చేసేస్తే ఫలితం రావొచ్చు. కానీ ఈ వికెట్ నుంచి బౌలర్లకు ఏ సహకారం దొరకడం లేదు.పెద్దగా టర్న్ కూడా లేదు' అని చెప్పాడు. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు ఉస్మాన్ ఖవాజా, కామెరూన్ గ్రీన్ శతకాలతో చెలరేగారు. దీంతో ఆ జట్టు 480 పరుగుల భారీ స్కోరు చేసింది. బదులుగా భారత జట్టులో కూడా శుభ్మన్ గిల్ కూడా సెంచరీ చేశాడు. ఈ మ్యాచ్ ఆరంభంలో ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్ను వికెట్ కీపర్ కేఎస్ భరత్ జారవిడిచాడు. దీంతో అతన్ని నెటిజన్లు తెగ ట్రోల్ చేశారు. దీనిపై కూడా స్పందించిన కనేరియా.. భరత్ అద్భుతంగా వికెట్ కీపింగ్ చేస్తున్నాడని, దీనికి అతన్ని మెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నాడు.'చాలా మంది ఆ కుర్రాడిని విమర్శించారు. అలా చేసుండాల్సింది కాదు. ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న అత్యుత్తమ వికెట్ కీపర్లలో అతను కూడా ఒకడు. కామెరూన్ గ్రీన్ను అవుట్ చేయడానికి భరత్ అందుకున్న క్యాచ్ అద్భుతం. చాలా కిందకు వంగి కూర్చున్నాడు. అలా చేయడం అంత ఈజీ కాదు' అని వివరించాడు.

## విమర్శించారని బ్యాటింగ్ పిచ్ చేయడం సరి కాదు: ఆకాశ్ చోప్రా



అహ్మదాబాద్: ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి మూడు టెస్టుకు ఉపయోగించిన స్పిన్ పిచ్లపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో చివరి టెస్టుకు ఫ్లాట్ వికెట్ సిద్ధం చేయడం సరికాదని మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. అహ్మదాబాద్ విక్పై ట్విటర్ వేదికగా స్పందించిన ఆకాశ్ చోప్రా.. 'ఒక విపరీతమైన చర్యను సమర్థించడానికి ఎప్పుడూ మరొక విపరీతమైన చర్య కారణంగా లేదా సాకుగా ఉండకూడదు'అని ట్వీట్ చేశాడు. విపరీతమైన టర్నింగ్ ట్రాక్స్పై జరిగిన తొలి మూడు టెస్టు మూడు రోజుల్లోనే ముగిసాయి. ముఖ్యంగా ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్ట్లో బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. దాంతో ఐసీసీ ఇండోర్ వికెట్కు పూర్ రేటింగ్ ఇచ్చింది. దాంతో నాలుగో టెస్టుకు బ్యాటింగ్ ట్రాక్ను సిద్ధం చేశారు. అహ్మదాబాద్ మైదానంలో రెండో రోజు చివర్లో పది ఓవర్లు మినహా.. ఆసీస్ బ్యాటర్లే పూర్తిగా బ్యాటింగ్ చేశారు. ఏకంగా తొలి ఇన్నింగ్స్లో ఆసీస్ 480 పరుగులు సాధించింది. కానీ, ఇదే పిచ్పై రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు తీసి సత్తా చాటాడు. సరైన ప్రాంతంలో బంతులేస్తే వికెట్లు తీయొచ్చని చాటి చెప్పాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్.. ఉస్మాన్ ఖవాజా(180), కామెరూన్ గ్రీన్ (114) సెంచరీలతో తొలి ఇన్నింగ్స్లో 480 పరుగులు చేసింది.రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్కు చెరొక వికెట్ దక్కింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ ధీటుగా బదులిస్తోంది. శుభ్మన్ గిల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హాఫ్ సెంచరీ ముంగిట పుజారా(42) ఔటవ్వగా.. క్రీజులోకి విరాట్ కోహ్లీ వచ్చాడు. 71 ఓవర్లు ముగిసేసరికి భారత్ 2 వికెట్లకు 209 పరుగులు చేసింది.

## దసరాలో నాది ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్



నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియన్ మాస్ యాక్షన్ మూవీ దసరా. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మించగా సంతోష్ నారాయణన్ దీనికి సంగీతం అందించారు. ఫస్ట్ లుక్ పోస్టర్స్, సాంగ్స్, టీజర్ తో అందరినీ ఆకట్టుకున్న దసరా థియేటరికల్ ట్రైలర్ మార్చి 14న అలానే మూవీ మార్చి 30న విడుదల కానున్నాయి. ఇక ఈ మూవీలో కీలమైన పాత్ర చేసిన యువ నటుడు దీక్షిత్ శెట్టి మీడియాతో ఆ మూవీ గురించిన పలు అనుభవాలు పంచుకున్నారు. మీట్ క్యూట్ వెబ్ సిరీస్ కోడైరెక్టర్ వినయ్ ఇటీవల దసరా మూవీలో క్యారెక్టర్ కోసం తనని రిఫర్ చేశారని దీక్షిత్ శెట్టి తెలిపారు. మీట్ క్యూట్లో నాని తన నటనను ఎంతో ఇష్టపడ్డారని, అందుకే దసరాలో తీసుకునేందుకు ఆయన ఆసక్తి చూపారని అన్నారు. దసరాలో నాని సన్నిహితుడిగా సూరి పాత్రలో నేను నటిస్తున్నాను, అలానే ఈ సినిమాలో నాది పూర్తి స్థాయి పాత్ర అని దీక్షిత్ చెప్పారు. దసరా తనకు మరో మూడు సినిమాల్లో అవకాశాలు తెచ్చిపెట్టిందని అన్నారు.తాను తెలంగాణ స్లాంగ్ నేర్చుకున్నానని, సినిమా కోసం తన బాడీ లాంగ్వేజ్ పట్టుకోసం చాలా హోమ్ వర్క్ చేసానని అన్నారు. షూటింగ్ సమయంలో నాని నుంచి చాలా నేర్చుకున్నానని, శ్రీకాంత్ ఓదెల సినిమాలోని సీన్స్ విషయమై తాను కోరుకున్నది సాధించే వరకు రాజీపడరని అన్నారు. తనని నమ్మి దసరా లో కీలకమైన పాత్రను అందించినందుకు నిర్మాత సుధాకర్ గారికి రుణపడి ఉంటానని దీక్షిత్ అన్నారు. కన్నడ ప్రేక్షకులు కూడా దసరా కోసం ఎదురు చూస్తున్నారని, ఈ రోజుల్లో సినిమాలకు భాషాపరమైన అడ్డంకులు లేవని, తప్పకుండా ఈ మూవీ అన్ని భాషల్లో పెద్ద సక్సెస్ అందుకుంటుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

## ప్రియాంక చోప్రాకి ఉపాసన థ్యాంక్స్



దిగ్గజ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన భారీ సినిమా ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అవార్డుల బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలోని నాటు నాటు పాట ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో నామినేట్ అయింది. ఈ నెల 12వ తేదీన (భారత్ లో 13) లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ లో అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. ఇప్పటికే రామ్ చరణ్ తేజ్, ఎన్టీఆర్, రాజమౌళి యూఎస్ లో సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఐతే, గోల్డెన్ బ్యూటీ ప్రియాంక చోప్రా దక్షిణాసియా చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖులకు ప్రీ ఆస్కార్ పార్టీ ఇచ్చింది. ఈ పార్టీకి రామ్ చరణ్, ఎన్టీఆర్ లతో పాటు భారత సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియాంక చోప్రాతో కలిసి రామ్ చరణ్, ఉపాసన దంపతులు ఫొటో దిగారు. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఐతే, ఉపాసన.. ప్రియాంక చోప్రాకి కృతజ్ఞతలు చెబుతూ.. 'హాలీవుడ్ లో ఎల్లప్పుడూ తమ కోసం బాసటగా ఉన్న ఆమెకు థ్యాంక్స్ అని ఉపాసన చెప్పింది.

మనం సినిమా

manamcinema

## సాలిడ్ రెస్పాన్స్తో అదరగొడుతున్న రావణాసుర.!




మాస్ మహారాజ రవితేజ నటించిన లాస్ట్ రెండు సినిమాలు కూడా ఒకదాన్ని మించి ఒకటి భారీ హిట్స్ కావడంతో నెక్స్ట్ తన నుంచి రానున్న సినిమాలపై మరిన్ని అంచనాలు ఉన్నాయి. మరి ఈ లిస్ట్ లో రిలీజ్ కి సిద్ధంగా ఉన్న చిత్రాల్లో దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం రావణాసుర కూడా ఒకటి. అయితే ఈ సినిమా నుంచి రీసెంట్ గా టీజర్ ని రిలీజ్ చేయగా దీనికి క్రేజీ రెస్పాన్స్ కొనసాగుతూ ఉండడం విశేషం. లేటెస్ట్ గా ఈ టీజర్ మరో మాసివ్ మార్క్ 13 మిలియన్ ప్లస్ వ్యూస్ ని క్రాస్ చేసి అదరగొట్టింది. దీనితో ఈ టీజర్ మాస్ మహారాజ్ కెరీర్ లో మరో బిగ్గెస్ట్ వ్యూస్ అందుకున్న టీజర్గా నిలిచి సినిమాపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో చూపిస్తుంది. ఇక ఈ సినిమాలో మొత్తం ఆరుగురు హీరోయిన్స్ కనిపించనుండగా యంగ్ హీరో సుశాంత్ కీలక పాత్రలో నటించాడు. అలాగే అభిషేక్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించిన ఈ సినిమా ఈ ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది.

## బలగం చిత్ర యూనిట్కి మెగాస్టార్ స్పెషల్ కంగ్రాట్స్.!



ఇటీవల టాలీవుడ్లో రిలీజ్ అయ్యిన ఓ చిత్రం ఆడియెన్స్ని ఎంతగానో అలరిస్తూ విమర్శకుల ప్రశంసలు కూడా అందు కున్న చిత్రమే బలగం. ప్రియదర్శి హీరోగా కళ్యాణి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని ప్రముఖ కమెడి యన్ టిల్లు వేణు దర్శకత్వం వహించాడు. మరి సినిమా రిలీజ్ రోజు నుంచి కూడా మంచి టాక్ మరియు అంతకంతకు మంచి వసూళ్లతో దూసుకెళ్తున్న ఈ సినిమా యూనిట్కి లేటెస్ట్గా మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి తన స్పెషల్ కంగ్రాట్స్ తెలియజేయడం విశేషం. చిత్ర యూనిట్ ని కలిసి దర్శకుడు వేణుకి ఆప్యాయంగా శాలువా కప్పి సన్మానించి సినిమా అద్భుతంగా ఉందని చాలా చాలా బాగుంది అని సహజంగా సినిమా ఉందని వేణు గతంలో ఓ స్కిట్లో కూడా ఈ తరహా చేసాడని గుర్తు చేసుకొని మరీ కొనియాడారు. అలాగే హీరో హీరోయిన్స్కి, నిర్మాత దిల్ రాజుకి శుభాకాంక్షలు తెలియజేసారు. దీనితో చిత్ర యూనిట్ అంతా మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పవర్ఫుల్ లుక్లో అదరగొట్టిన పవర్ స్టార్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హీరోగా ఒక్కో సినిమాతో వరుసగా సక్సెస్ లు సొంతం చేసుకుంటూ కెరీర్ పరంగా దూసుకెళ్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన నటించిన వకీల్ సాబ్, భీమ్లా నాయక్ సినిమాలు రెండూ కూడా సూపర్ సక్సెస్లు సొంతం చేసుకుని హీరోగా ఆయన క్రేజ్ని మరింతగా పెంచాయి. ప్రస్తుతం క్రిష్తో హరిహర వీరమల్లు, సముద్రఖనితో వినోదయ సిత్తం మూవీ రీమేక్స్ లో నటిస్తున్నారు పవర్ స్టార్. దాని అనంతరం సుజీత్, హరీష్ శంకర్ ల సినిమాల షూట్స్ లో ఆయన జాయిన్ అవ్వనున్నారు. మరోవైపు రాజకీయాల్లో కూడా ఎంతో యాక్టివ్ గా కొనసాగుతున్న పవన్, మార్చి 14న మచిలీపట్నంలో జరుగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నారు. అందులో భాగంగా నేడు విజయవాడకి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు పవర్ స్టార్. కాగా ఆయన విమానంలో దిగిన ఒక పవర్ఫుల్ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక నటుడిగా 27 ఏళ్ళ సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని ఆడియన్స్, ఫ్యాన్స్తో పవర్ స్టార్ గా గొప్ప పేరుని అలానే ఎన్నో బ్లాక్ బస్టర్ సక్సెస్లని, భారీ క్రేజ్ని సొంతం చేసుకుంటూ కొనసాగుతున్నారు. ఇక తమ అభిమాన పవర్ స్టార్ అటు సినిమాల పరంగా అలానే ఇటు రాజకీయాల పరంగా కూడా ఇకపై మరింత సక్సెస్ఫుల్ గా దూసుకెళ్లాలని కోరుతూ పలువురు ఫ్యాన్స్, ఆడియన్స్ సోషల్ మీడియా మాధ్యమాల్లో కామెంట్స్ చేస్తున్నారు.

## మాస్ మీటర్ సాంగ్లో కిరణ్ అబ్బవరం




యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ తో మంచి హిట్ అందుకొని మళ్ళీ ట్రాక్ లోకి రాగ ఇక నెక్స్ట్ అయితే సాలిడ్ మాస్ ట్రీట్ ఇచ్చేందుకు ఈ యంగ్ హీరో రెడీ గా ఉన్నాడు. అయితే ఆ చిత్రమే మీటర్ కాగా ఈ చిత్రాన్ని రమేష్ కాదూరి దర్శకత్వం వహించగా ఈ సినిమా నుంచి వచ్చిన రీసెంట్ టీజర్ తో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక లేటెస్ట్ గా అయితే ఓ మాస్ సాంగ్ షూట్ లో బిజీగా ఉన్నట్టుగా కిరణ్ అబ్బవరం తమ సెట్స్ నుంచి పోస్ట్ చేసాడు. డిఫరెంట్ కాస్ట్యూమ్స్ తో అయితే తాను కనిపిస్తుండగా బ్యాక్గ్రౌండ్ లో సాంగ్ డాన్సర్స్ కనిపిస్తున్నారు. మరి దీనికి అయితే మాస్ సాంగ్ లోడింగ్ అంటూ కాప్షన్ కూడా పెట్టాడు ఏఈ యంగ్ హీరో. మరి ఈ చిత్రానికి సంగీతం సాయి కార్తీక్ అందిస్తుండగా ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. అలాగే ఈ చిత్రం ఈ ఏప్రిల్ 7న రిలీజ్ కి సిద్ధంగా ఉంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.